VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

రిజిస్ట్రేషన్ నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: సోమవారం; జూన్ 21; 1954 ★ సంచిక 76

సిటి టెక్నికల్ కాలేజీ — విజయవాడ-2.

ఈ సంవత్సరము 21-6-54 నుండి తిరిగి ప్రారంభము.

ఓవర్సీర్ డ్రాట్స్‌మన్ కోర్సు; 10 మాసములు ఎస్.ఎస్.ఎల్.సి. గాని మెట్రిక్ గాని చదివి తప్పినవారు చదువ వచ్చును. ఈ కాలేజీ నుండి క్రిందటి మూడు సంవత్సరములలో చదివినవారు సుమారు 90% ఉద్యోగములలో ఉన్నారు. ఎ ఎమ్. ఐ. ఇ. కోర్సు 3 సంవత్సరాలు: ఫస్టు గ్రూపు ఎస్. పి. సి. తో యింటరు ప్యాసయినవారు చదువ వచ్చును. ప్యాసయినవారు బి.ఇ. లేక బి. ఎస్ సి. ప్యాసయినవారితో ఉద్యోగములను సమానాస్థానం ప్రాస్పెక్టస్‌కు అడ్మిషన్ ఫీజుగా ఒక రూపాయి ఎం. ఒ. ద్వారా పంపవలెను. —ప్రిన్సిపాల్.

తూర్పు బెంగాల్‌లో అరెస్టులు

ఇప్పటివరకూ 1,051 మంది

★

ఢాకా, జూన్ 20

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన ప్రారంభమైనప్పటి నుండీ నిన్నటివరకూ 1,051 మంది అరెస్టు చేయబడ్డారు. అరెస్టు అయిన వారిలో 58 గురు శాసనసభ్యులూ, ఇద్దరు కాలేజీ ప్రొఫెసర్లూ, వంద మంది స్కూలు టీచర్లు, విద్యార్థులూ ఉన్నారు.

గౌతేమాలాపై దాడినిగురించి చర్చకు భద్రతాసమితిసమావేశం

అమెరికా ప్రోత్సాహంతోనే తమ దేశంపై దాడి జరిగిందని గౌతేమాలా విదేశాంగమంత్రి స్పష్టీకరణ

సరిహద్దులనుండి 7 మైళ్లవరకు శత్రుసైన్యాల దురాక్రమణ

న్యూయార్క్, జూన్ 19

"ప్రస్తుతం మా దేశంమీద సాగుతున్న దురాక్రమణను అరికట్టేందుకుగాను భద్రతాసమితి ప్రత్యేక సమావేశాన్ని యేర్పాటు చేయాలి" అని గౌతేమాలా ప్రభుత్వం ఈ వేళ భద్రతాసమితిని కోరింది. గౌతేమాలా ప్రభుత్వం ఈ కేబుల్‌ను, భద్రతాసమితికీమూసంలో అధ్యక్షుడైన హెన్రీ కాబోట్ లాడ్జ్‌కి పంపింది. భద్రతాసమితి సమావేశం ఈ సమస్యను చర్చించేందుకు సోమవారంనాడు సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది.

"లోపలుంది విదేశీ గుత్త పెట్టుబడిదారుల ప్రోత్సాహంతో, హోండురా, నికరాగ్వా దేశాల ప్రభుత్వాలు ఈ దురాక్రమణను సాగిస్తున్నవి" అని, గౌతేమాలా విదేశాంగమంత్రి, గిల్లెర్మో టొరియెల్లో, భద్రతాసమితికి వ్రాసిన లేఖలో పేర్కొన్నాడు.

గౌతేమాలాలో కావలసినంత ఆస్తి పాస్తుల్ని సంపాదించుకున్న 'అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ' యే ఈ గుత్తపెట్టుబడిదారుల సంస్థ అని పేర్కొంటున్నారు.

కాబోట్ అమెరికాలో జరుగుతున్న నిర్దయంసనా కార్యక్రమాన్ని ఆపేందుకు' ఈ సమస్యను భద్రతాసమితి 34, 35, 39 నిబంధనల ప్రకారం, చర్చించాలని గౌతేమాలా ప్రభుత్వం కోరింది.

తన పునికికి భంగం వాటిల్లుతున్న దనుకునే ఏ దేశమైనా భద్రతా సమితి ప్రత్యేక సమావేశాన్ని జరపమని కోరవచ్చునని, భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్న లాడ్జ్' అన్నాడు.

యుద్ధగతి

న్యూయార్క్‌కు చేరిన వార్తలనుబట్టి ఈ క్రింది విషయాలు తెలియవస్తున్నాయి:

పొరుగునే వున్న హోండురాసుండి దాడిని ప్రారంభించిన శత్రు సైన్యాలు కొద్దికాలంలోనే సరిహద్దులోని చాలా పట్టణాలను హస్తగతం చేసుకొన్నాయి. ఈ శత్రు సైన్యాల బలం సుమారు రెండువేలుంటుంది. ఇదివరకు గౌతేమాలా వైమానిక సైన్యాధికారిగా పనిచేసిన కలోనెల్ కాస్టిల్లో ఆర్మాస్, ఈ సైన్యానికి నాయకత్వం వహిస్తున్నాడు.

ప్యూయెగ్టోబారియో, శాన్‌జోస్ పట్టణాలు శత్రుసేవల హస్తగతమయ్యాయి. ఈ పట్టణాలలోనే గౌతేమాలాకు అవసరమైన నూనె నిలవలు వున్నాయి. కాగా యిప్పుడు గౌతేమాలా వైమానిక శక్తి కుంటుపడవచ్చును.

హోండురాసు సరిహద్దులనుండి భూమి మీదుగానూ, హోండురా అధీనంలో వున్న 'పాగ్' ద్వీపంనుండి సముద్రంమీదుగానూ శత్రు సైన్యాలు గౌతేమాలామీద దాడిని ప్రారంభించాయి. గౌతేమాలా ప్రభుత్వ సైనిక సంఖ్య సుమారు 7 వేలుంటుందని.

గౌతేమాలా పట్టణంమీద శత్రు విమానాలు

గౌతేమాలా పట్టణంమీద శత్రు సేవల విమానాలు బాంబులు వేశాయి ఈ పట్టణంలో పూర్తి 'బ్లాక్‌అవుట్' అమలు జరుపబడుతోంది. ఇంతవరకే పట్టణంమీద శత్రు విమానాలు మూడు సార్లు వచ్చి బాంబులు వేశాయి.

గౌతేమాలాలోవున్న రాయిటర్ విలేఖరి పంపిన టెలిఫోను వార్తల ప్రకారం, శత్రు సైన్యాలు గౌతేమాలా పట్టణం వైపుకు పురోగమిస్తున్నాయి. హోండురా సరిహద్దులనుండి 20 మైళ్ళు లోపలికి వచ్చేశాయి. కాని గౌతేమాలా ప్రభుత్వ వార్తల ప్రకారం శత్రు సైన్యాలు సరిహద్దులనుండి 7 మైళ్ళు మాత్రమే ముందుకు వచ్చాయని తెలుస్తోంది.

కల్లబొల్లి కబుర్లు

నికరాగ్వా, హోండురా రాజ్యాలకు అమెరికా పంపిన ఆయుధసామగ్రి యీ యుద్ధంలో వినియోగించబడటం లేదనే తమ వుద్దేశమని అమెరికన్ ప్రచారశాఖ ఒక ప్రకటన చేసింది. మాకూ, గౌతేమాలా ప్రభుత్వానికీ సత్సంబంధాలు లేనిమాట నిజమే కాని, గౌతేమాలా పరిస్థితిని అంతర్జాతీయ చర్యద్వారా సరిచేయాలని మాత్రమే మా ప్రయత్నం. మేము యీ శత్రు సైన్యాలకు సహాయం జేస్తున్నామన్నమాట నిజం కాదని కూడా అమెరికన్ ప్రచారశాఖ చెబుతోంది.

గౌతేమాలా దేశవ్యవహారాల మంత్రి ప్రకటన

గౌతేమాలా దేశ్యవహారాలమంత్రి ఈక్రింది ప్రకటనను జేశాడని రాయిటర్ విలేఖరి చెబుతున్నాడు:

"నిన్న మధ్యాహ్నమూ, అర్ధరాత్రి వేళా, శత్రుసైన్యాలు మన మాతృభూమి మీద దాడిచేయడం ప్రారంభించాయి.

"అంతర్జాతీయ కట్టుబాట్లనన్నిటినీ కాలదన్ని ఈశత్రుసైన్యాలమన దేశాన్ని దురాక్రమణ చెయ్యాలని తుత్తినిస్తున్నాయి. మన భవనాలను ఈ శత్రువిమానాలు ధ్వంసం చేస్తున్నాయి. ఈ పైశాచిక కాండకు గురౌతున్న ప్రజలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను."

గౌతేమాలా విదేశాంగ మంత్రి ప్రకటన

గౌతేమాలా విదేశాంగ మంత్రి సెనార్ గిల్లర్మో టొరియెల్లో, గౌతేమాలా పట్టణంలోని పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో ఇలాఅన్నాడు:

"గౌతేమాలా యుద్ధం ప్రారంభమైంది. గుర్తించటానికి వీలులేని కొన్ని విమానాలు మా దేశంమీద దాడిజేసి మా పట్టణాలమీద, ప్రత్యేకించి మా 'నూనె నిలవలమీద' బాంబులు వేశాయి. మా దేశ ప్రజలు దీనికేమీ భయపడరు. దేశమంతా ఏకమై, ఒక్కమనిషిలా నిలబడి, శత్రువులతో పోరాడుతుంది.

"శత్రుదాడివల్ల మా దేశం యింతవరకూ అనుసరిస్తూవచ్చిన విధానాలలో మార్పేమీ జరగదు: మేం విచలితులం కాము.

"ఈ దాడికి మా పొరుగునవున్న హోండురా ప్రభుత్వమూ, ఆ ప్రభుత్వానికి అండగా నిలబడ్డ అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీలే కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చును.

"అమెరికాలాంటి పెద్దదేశం, మాలాంటి చిన్న దేశాలమీద ఎందుకు దాడి చెయ్యాలో, తన ప్రజాస్వామ్య సాంప్రదాయాన్ని కాలరాచి, ఈ దురాక్రమణకు ఎందుకు సాయంచెయ్యాలో నాకు తెలియడం లేదు.

(మిగతా 4వ పేజీ)

గౌతేమాలాపై దురాక్రమణకు అమెరికా ప్రభుత్వమే కారణం

తూర్పు బెర్లిన్ రేడియో వ్యాఖ్య

లండన్, జూన్ 19

గౌతేమాలాపై జరిగినదురాక్రమణకుఅమెరికాప్రభుత్వంలో పలుకుబడిగల వర్గాలే ప్రధాన కారణమని నేడు తూర్పు బెర్లిన్ రేడియో వ్యాఖ్యానించింది.

గౌతేమాలాలోని పరిస్థితిని గురించి తూర్పుబెర్లిన్ రేడియో ఇలా వ్యాఖ్యానించింది:

"గౌతేమాలాపై దురాక్రమణకు ముఖ్యకారకుడు అమెరికన్ విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లస్.

"అమెరికన్ అంతర్జాతీయ కేంద్రత్వాన్ని కున్న యునైటెడ్ ఫ్రూట్ కంపెనీలోని భాగస్వాములూ, అమెరికన్ సెనేటర్ మెకార్థీ, జనరల్ మాగ్రుడ్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, డల్లస్‌లకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి.

"అమెరికా ప్రభుత్వంలో పలుకుబడివున్న వర్గాలు స్వయంగా ప్రేరేపించిన యుద్ధమే ఇప్పుడు గౌతేమాలాలో జరుగుతున్నది. ఇందుకనే గౌతేమాలాకు పొరుగునవున్న హోండురా నికరాగ్వా రాజ్యాలకు అమెరికా ఆయుధ సహాయం పంపిస్తూ వచ్చింది. ఒక్క నికరాగ్వా రాజ్యానికే అమెరికా 30 లక్షల డాలర్ల విలువగల విమానాలనూ, యుద్ధ సామగ్రినీ అందజేసింది.

"గౌతేమాలా నుండి మాకు చేరిన వార్తల ప్రకారం శత్రు సైన్యాలు 7 మైళ్ళ భూభాగాన్ని దురాక్రమణ చేసినట్లు తెలియవస్తోంది.

"కాని, గౌతేమాలా విదేశాంగ మంత్రి యింకా తన ప్రభుత్వ సైన్యాలు యుద్ధంలోకి దిగలేదని, ఇందుకు కారణం రక్తపాతాన్ని అరికట్టడానికి, ఈ సమస్యను అంతర్జాతీయ అంతిమంగా పరిష్కరించాలనీ తన ప్రభుత్వం అభిప్రాయం పడటం వల్లనేనని చెప్పాడు.

"నిన్నటి గౌతేమాలా మీద బాంబులు వేసిన విమానాలకు ఈ తర్వాత అమెరికా గుర్తులున్నాయని తేలుస్తోంది. ఈ విమానాలు నికరాగ్వా విమానాశ్రయాల నుండి బయలుదేరివచ్చాయి.

మాస్కో రేడియో వ్యాఖ్య

గౌతేమాలా పరిస్థితిపై మాస్కో రేడియో ఇలా వ్యాఖ్యానించింది:

"గౌతేమాలాలోని రైతులందర్నీ బలవంతగా కాడిక్రిందికి తెచ్చుకునేందుకు, బానిసత్వంలో మునిగేలాగు; యుద్ధ సామగ్రి వర్తకులకు అమెరికా ఆయుధసామగ్రి యీ యుద్ధంలో వినియోగించబడటం లేదనే తమ వుద్దేశమని అమెరికన్ ప్రచారశాఖ ఒక ప్రకటన చేసింది. మాకూ, గౌతేమాలా ప్రభుత్వానికీ సత్సంబంధాలు లేనిమాట నిజమే కాని, గౌతేమాలా పరిస్థితిని అంతర్జాతీయ చర్యద్వారా సరిచేయాలని మాత్రమే మా ప్రయత్నం. మేము యీ శత్రు సైన్యాలకు సహాయం జేస్తున్నామన్నమాట నిజం కాదని కూడా అమెరికన్ ప్రచారశాఖ చెబుతోంది.

గౌతేమాలా దేశవ్యవహారాల మంత్రి ప్రకటన

గౌతేమాలా దేశ్యవహారాలమంత్రి ఈక్రింది ప్రకటనను జేశాడని రాయిటర్ విలేఖరి చెబుతున్నాడు:

"నిన్న మధ్యాహ్నమూ, అర్ధరాత్రి వేళా, శత్రుసైన్యాలు మన మాతృభూమి మీద దాడిచేయడం ప్రారంభించాయి.

"అంతర్జాతీయ కట్టుబాట్లనన్నిటినీ కాలదన్ని ఈశత్రుసైన్యాలమన దేశాన్ని దురాక్రమణ చెయ్యాలని తుత్తినిస్తున్నాయి. మన భవనాలను ఈ శత్రువిమానాలు ధ్వంసం చేస్తున్నాయి. ఈ పైశాచిక కాండకు గురౌతున్న ప్రజలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను."

గౌతేమాలా విదేశాంగ మంత్రి ప్రకటన

గౌతేమాలా విదేశాంగ మంత్రి సెనార్ గిల్లర్మో టొరియెల్లో, గౌతేమాలా పట్టణంలోని పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠిలో ఇలాఅన్నాడు:

"గౌతేమాలా యుద్ధం ప్రారంభమైంది. గుర్తించటానికి వీలులేని కొన్ని విమానాలు మా దేశంమీద దాడిజేసి మా పట్టణాలమీద, ప్రత్యేకించి మా 'నూనె నిలవలమీద' బాంబులు వేశాయి. మా దేశ ప్రజలు దీనికేమీ భయపడరు. దేశమంతా ఏకమై, ఒక్కమనిషిలా నిలబడి, శత్రువులతో పోరాడుతుంది.

"శత్రుదాడివల్ల మా దేశం యింతవరకూ అనుసరిస్తూవచ్చిన విధానాలలో మార్పేమీ జరగదు: మేం విచలితులం కాము.

"ఈ దాడికి మా పొరుగునవున్న హోండురా ప్రభుత్వమూ, ఆ ప్రభుత్వానికి అండగా నిలబడ్డ అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీలే కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చును.

"అమెరికాలాంటి పెద్దదేశం, మాలాంటి చిన్న దేశాలమీద ఎందుకు దాడి చెయ్యాలో, తన ప్రజాస్వామ్య సాంప్రదాయాన్ని కాలరాచి, ఈ దురాక్రమణకు ఎందుకు సాయంచెయ్యాలో నాకు తెలియడం లేదు.

(మిగతా 4వ పేజీ)

అర్జెంటైనాలో ప్రతిపక్షం నిరసన

"అమెరికా అందించిన ఆయుధాలతో సన్నద్ధమై, దాడిచేస్తున్న పొరుగురాజ్యాలందు నిస్సహాయంగా నిలబడ్డ గౌతేమాలా ప్రజలకు అండగా వున్నామని అమెరికా ప్రజలందరూ ప్రత్యక్షంగా చాటిచెప్పాలి" అని అర్జెంటైనాలోని ప్రతిపక్ష, రాడికల్ పార్టీ, ఈ వేళ ఒక ప్రకటన చేసింది.

"కాని అర్జెంటైనా ప్రభుత్వం యింతవరకూ యీ విషయాన్ని గురించి నోరుమెదపకుండా వూరుకుంటోంది.

కొత్త ఫ్రెంచి మంత్రి వర్గ నిర్మాణం

పారిస్, జూన్ 19

ఫ్రెంచి ప్రధాని పీరీ మెండే-ఫ్రాన్స్ తన మంత్రివర్గ సభ్యుల పేర్లను నేడు ప్రకటించాడు. ఆయన నూతన మంత్రివర్గంలో విదేశాంగ శాఖనుకూడా తానే నిర్వహిస్తాడు.

ఈ మంత్రివర్గంలో అయిదు పార్టీలకు చెందినవారున్నారు. ఆ పెంట్లీలోని ప్రధానమయిన కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల ప్రతినిధు లెవ్వరూ మంత్రివర్గంలో చేరలేదు. జనరల్ డీగాల్ పార్టీకి చెందిన జనరల్ పీరీ కోనిగ్ రక్షణశాఖామంత్రిగానియమించబడ్డాడు. జాక్ బిదా యొక్క పాప్యులర్ రిపబ్లికన్ పార్టీ నిషేధాలను ధిక్కరించి ఆ పార్టీకిచెందిన రాబర్ట్ బురో సమరాంతర ప్రాంతాల శాఖను స్వీకరించాడు. ఈమారు మొరాక్కో, ట్యునీషియాల కోశాఖ సృష్టించబడి దానికి ఒకమంత్రి నియమించబడ్డాడు. ఈశాఖకు డీగాల్ పార్టీకి చెందిన క్రిస్టియన్ ఫౌచే నియమించబడ్డాడు.

మెండే-ఫ్రాన్సు మంత్రివర్గంలో 15 మంది మంత్రులూ, 13 మంది ప్రభుత్వ కార్యదర్శులూ మొత్తం 28 మంది వున్నారు. పోయిన ప్రభుత్వంలో వీరి సంఖ్య 38. గత ప్రభుత్వాలన్నిటికీ సగటున 40 కి తక్కువ ఎప్పుడూలేదు.

నూతన ప్రధాని మెండే-ఫ్రాన్సు సోమవారంనాడు జెనీవాకుప్రయాణమై వెడతాడని చెప్పున్నారు. కాని, ఏ నిర్ణయమూ రేపు ఈడెన్ నుకలవకుండా కాని తేలదట.

దగ్గిరాల నియోజక వర్గంలో ఉపఎన్నిక

మధ్యాహ్నం పన్నెండు గంటలకే నూటికి 65 వంతుల వోట్లు పోలింగ్

★

కమ్యూనిస్టు అభ్యర్థిదే పైచేయని అంచనా

కాంగ్రెసు కుతంత్రాలను ఎదిర్చి నిలిచిన నియోజకవర్గ ప్రజలకు శ్రీ కొల్లా వెంకయ్యగారి అభినందన

[విశాలాంధ్ర విలేఖరి]

దుగ్గిరాల, జూన్ 20

దుగ్గిరాల నియోజకవర్గ ఉప ఎన్నికకు నేటి ఉదయం 7 గంటలకు పోలింగు ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకూ జరిగిన పోలింగు సరళిని చూస్తే కమ్యూనిస్టు అభ్యర్థికే అందరికన్నా ఎక్కువ వోట్లు పోలు అయినట్లు కనిపిస్తోంది. పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెసుకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడినందుకు గుంటూరుజిల్లా కమ్యూనిస్టు నాయకుడు నియోజకవర్గ ప్రజలను అభినందించాడు.

ఉదయమే వేలాది స్త్రీ పురుషులు ఎర్రజెండాలు చేతబట్టి కమ్యూనిస్టు పార్టీకి విజయమనివాదాలిస్తూ పోలింగ్ బూత్‌ల వద్దకు నడిచి వచ్చారు.

కొల్లిపర, నందివెలుగు, కొత్తపర, కంచెర్లపాలెం, గుడివాడ, కొలకలూరు, పెనుమాలెం, వల్లభాపురం, ఈమని మొదలైన పోలింగు కేంద్రాలలో సందిట పనిపాటల నెత్తుకొన్న స్త్రీలు కూడా ఎర్రజెండాలతో జయనినాదాలతో ఊరేగింపుగా వచ్చి వోట్లు వేశారు.

నేడు మొత్తం 36 కేంద్రాలలో పోలింగు జరిగింది. ఉదయం జరిగిన పోలింగు సరళిని చూసి లోక్‌పార్టీవారు తమకు డిపాజిట్టు కూడా దక్కదేమోనని చింతలోపడ్డారు. కాంగ్రెసువారికి ఆశలు సన్నగిల్లాయి. లోగడ కాంగ్రెసువారికి కేంద్రంగా వుండిన కొల్లిపరలో కూడా కమ్యూనిస్టు అభ్యర్థికే ఎక్కువ ఓట్లు పోలైనాయని పరిశీలకులంటున్నారు.

నియోజకవర్గం మొత్తం ఓట్లలో ఇంతవరకూ నూటికి 65 వంతులు పోలైనాయని, పోలైనవాటిలో నూటికి 45 నుంచి 50 వరకూ కమ్యూనిస్టు అభ్యర్థికిపోలైనాయని పరిశీలకులంటున్నారు.

ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగు మధ్యాహ్నం 12 గంటలకు ముగిసి 2 గంటల నుంచి తిరిగి ప్రారంభమైంది. సాయంత్రం ఆరు గంటల వరకూ సాగుతుంది.

వోటర్లకు శ్రీ కొల్లా వెంకయ్యగారి అభివందనలు

ఉదయం పోలింగు ముగిసిన తర్వాత గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కొల్లా వెంకయ్యగారిని "విశాలాంధ్ర" విలేఖరి కలుసుకొని పోలింగు జరిగిన విధానంపై అభిప్రాయం అడగగా ఆయన ఇలా అన్నారు:

"కాంగ్రెసు నాయకులు పచ్చి అబద్ధాలు ప్రచారంచేసినప్పటికీ, ఎన్నో కుతంత్రాలు పన్నినప్పటికీ, గ్రామగ్రామానా భూస్వాములను ఎదిరించి పేద ప్రజలను చైతన్యపరచటానికీ దుగ్గిరాల నియోజకవర్గ ప్రజలు వాటి నన్నిటినీ త్రిప్పుకొంటిని నిలబడ్డారు. భూస్వాములు కుట్రలను కుతంత్ర ప్రచారాలనూ వ్యతిరేకించి నిలబడ్డ దుగ్గిరాల నియోజకవర్గ ప్రజలకు అభివందిస్తున్నాను" అని ఆయన అన్నారు.

బొంబాయి నగర భవితవ్యం

శ్రీ పాటిల్, శంకర్‌రావ్ దేవ్‌ల మధ్య చర్చ

బొంబాయి, జూన్ 19

బొంబాయి రాష్ట్రాన్ని భాషాప్రయుక్తంగా విభజించితే, బొంబాయి నగర భవిష్యత్తు ఏమిటి అనే విషయంపై ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ యస్. కె. పాటిల్‌కు, సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు అధ్యక్షులు శ్రీ శంకర్‌రావుదేవ్‌కు మధ్య సంభాషణలు సాగుతున్నాయి.

బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని శ్రీ పాటిల్ వాదిస్తున్నారు. మహారాష్ట్రంలో బొంబాయి నగరాన్ని చేర్చాలని శ్రీ శంకర్‌రావుదేవ్ ప్రభృతులు వాదిస్తున్నారు.

శాంతియుతంగా సోషలిస్టు సమాజ నిర్మాణం

★

నవచైనా ధ్యేయాన్నిగురించి చిత్తురాజ్యాంగ చట్టం వివరణ

లండన్, జూన్ 18

కార్మిక, కర్షకుల సమైక్యతపై ఆధారపడి, శ్రామికవర్గం చేత నిర్వహించబడుతున్న చైనాలోని ప్రజాతంత్ర రాజ్యాంగం శాంతియుతమయిన పద్ధతులలో దోపిడినీ, దారిద్ర్యాన్నీ నిర్మూలించి, సుఖ సంపదలతో తులదూగే సోషలిస్టు వ్యవస్థను నిర్మించుతుందని నవచైనా చిత్తు రాజ్యాంగచట్టం వివరిస్తూంది.

నవచైనా వార్తాసంస్థ నేడు చైనా రాజ్యాంగం చిత్తుపట్టాన్ని ప్రకటించింది.

దీనిలో నూరు అను నిబంధనలున్నాయి. మావో-సే-టుంగ్ అధ్యక్షతన ఏర్పడిన ఒక సంఘం దీనిని తయారు చేసింది.

దీనిని దేశంలోని ప్రజాకంఠంగా చెప్పిస్తూంది. దానికి రోన్న సవరణలు కూడా చేరవచ్చు. ఆ సవరణలతో అది చైనా ప్రజాసభ ఆమోదానికి వస్తుంది.

ఈ చిత్తు రాజ్యాంగ చట్టం చైనాలో ప్రస్తుతం ప్రభుత్వాన్ని ప్రజాతంత్ర నియంత్రణగా పేర్కొంది. శ్రామికుల, కర్షకుల సమైక్యతపై ఆధారపడి, శ్రామికవర్గంచేత నడిపింపబడుతున్న ప్రజాతంత్ర రాజ్యాంగంగా దీన్ని దోపిడి దానిని ఈ చట్టం పేర్కొంది. దేశంలో దోపిడీని దారిద్ర్యాన్ని రద్దుపరచి, సంపన్నం, సుఖసంతోషాలతో కూడిన సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం ఈ ప్రభుత్వ కర్తవ్యంగా రాజ్యాంగ చట్టం వివరించింది.

ప్రస్తుతం వున్న దశలో, సోషలిస్టు సమాజ వ్యవస్థకు మధ్యకాలంలో కొన్ని మరతులతో పెట్టుబడిదారీ పద్ధతి అనుమతించబడుతుందంటూ, ఈ నాడు ఉత్పత్తి సాధనాలపై పెట్టుబడి మూడు తరహాలుగా వున్నదని రాజ్యాంగ చట్టం వివరిస్తూంది. (1) ప్రభుత్వం-అంటే ప్రజలందరి యాజమాన్యం క్రింద వున్నవి. (2) సహకార సంస్థల యాజమాన్యం క్రింద వున్నవి. (3) శ్రమజీవుల వ్యక్తిగత అధికారంలోనూ, పెట్టుబడిదారుల అధీనంలోనూ వున్నవి.

ఉత్పత్తి సాధనాలపైనా, ఆస్తులపైనా పెట్టుబడిదారులకుగల హక్కులను రక్షణయిస్తూ రాజ్యాంగ చట్టం పీఠికలో పేర్కొనబడ్డాయి.

"ఈ సంధి దశలో మొట్టమొట్టగా దేశాన్ని సోషలిస్టు పద్ధతులపై పారిశ్రామికంగా పునర్నిర్మాణం చేయటమే మా కర్తవ్యం. ఇది మన ప్రభుత్వ నీతి. జాతీయ సంక్షేమానికీ, ప్రజల జీవనాధారానికి ఉపయోగకరమయిన పెట్టుబడిదారీ పరిశ్రమలను, వ్యాపారాలను ప్రభుత్వ కార్య నిర్వహణశాఖ పెత్తనంలోనూ, ప్రభుత్వం చేతిలోని పరిశ్రమల, నాయకత్వం ద్వారానూ, కార్మికుల పర్యవేక్షణ క్రిందనూ ఆదుపులో వుంచి వానిలోగల ఉపయోగకరలక్షణాలను వినియోగంలో పెడుతుంది. జాతీయ క్షేమానికీ, ప్రజల జీవనానికీ వుపయోగం కాని దుర్లక్షణాలను నిరోధిస్తుంది. పెట్టుబడిదారీ పరిశ్రమలూ, వాణిజ్యమూ ప్రభుత్వాధీన ఆర్థిక వ్యవస్థలోకి మార్పు చెందేటందుకై ప్రోత్సాహం ఇస్తుంది. దారిచూపుతుంది. మెట్టు మెట్టుగా పెట్టుబడిదారుల హక్కు ప్రజల హక్కుగా మార్పుచెందేటట్లు తోడ్పడుతుంది.

ప్రజల ప్రయోజనాలను భిన్నపరచడంగాని, సామాజిక ఆర్థిక విధానాన్ని తలక్రిందులు చేయడంగాని, జాతీయార్థిక ప్రణాళికను భిన్నపరచడంగాని చేయరాదని పెట్టుబడిదారులకు ప్రభుత్వం హెచ్చరిస్తూంది.

ప్రతి పౌరునికీ పని కల్పించే బాధ్యతను తీసుకొంటూ నవచైనాలో "పని చేయగల ప్రతివ్యక్తికీ పనిచేయడం అనేది ఒక గౌరవం" అని వ్రాసింది.

నవచైనా ప్రజాతంత్ర ప్రభుత్వం స్థాపించిన మొదలు సోషలిస్టు వ్యవస్థ ఏర్పడేవరకూ వున్న సంధికాలంలో స్వాధీనంచేసుకున్న బాధ్యతలను రాజ్యాంగ చట్టం పీఠికలో పేర్కొనబడ్డాయి.

"ఈ సంధి దశలో మొట్టమొట్టగా దేశాన్ని సోషలిస్టు పద్ధతులపై పారిశ్రామికంగా పునర్నిర్మాణం చేయటమే మా కర్తవ్యం. అదు సోషలిస్టు వ్యవస్థల నిర్మాణమే. ఇది మన ప్రభుత్వ నీతి." అనేది ప్రభుత్వ నీతి. జాతీయ సంక్షేమానికీ, ప్రజల జీవనాధారానికి ఉపయోగకరమయిన పెట్టుబడిదారీ పరిశ్రమలను, వ్యాపారాలను ప్రభుత్వ కార్య నిర్వహణశాఖ పెత్తనంలోనూ, ప్రభుత్వం చేతిలోని పరిశ్రమల, నాయకత్వం ద్వారానూ, కార్మికుల పర్యవేక్షణ క్రిందనూ ఆదుపులో వుంచి వానిలోగల ఉపయోగకరలక్షణాలను వినియోగంలో పెడుతుంది. జాతీయ క్షేమానికీ, ప్రజల జీవనానికీ వుపయోగం కాని దుర్లక్షణాలను నిరోధిస్తుంది. పెట్టుబడిదారీ పరిశ్రమలూ, వాణిజ్యమూ ప్రభుత్వాధీన ఆర్థిక వ్యవస్థలోకి మార్పు చెందేటందుకై ప్రోత్సాహం ఇస్తుంది. దారిచూపుతుంది. మెట్టు మెట్టుగా పెట్టుబడిదారుల హక్కు ప్రజల హక్కుగా మార్పుచెందేటట్లు తోడ్పడుతుంది.

ప్రజల ప్రయోజనాలను భిన్నపరచడంగాని, సామాజిక ఆర్థిక విధానాన్ని తలక్రిందులు చేయడంగాని, జాతీయార్థిక ప్రణాళికను భిన్నపరచడంగాని చేయరాదని పెట్టుబడిదారులను ప్రభుత్వం హెచ్చరిస్తూంది.

ప్రతి పౌరునికీ పని కల్పించే బాధ్యతను తీసుకొంటూ నవచైనాలో "పని చేయగల ప్రతివ్యక్తికీ పనిచేయడం అనేది ఒక గౌరవం" అని వ్రాసింది.

నవచైనా ప్రజాతంత్ర ప్రభుత్వం స్థాపించిన మొదలు సోషలిస్టు వ్యవస్థ ఏర్పడేవరకూ వున్న సంధికాలంలో స్వాధీనంచేసుకున్న బాధ్యతలు రాజ్యాంగ చట్టం పీఠికలో పేర్కొనబడ్డాయి.

"ఈ సంధి దశలో మొట్టమొట్టగా దేశాన్ని సోషలిస్టు పద్ధతులపై పారిశ్రామికంగా పునర్నిర్మాణం చేయటమే మా కర్తవ్యం. అదు సోషలిస్టు వ్యవస్థల నిర్మాణమే. ఇది మన ప్రభుత్వ నీతి." అనేది ప్రభుత్వ నీతి. జాతీయ సంక్షేమానికీ, ప్రజల జీవనాధారానికి ఉపయోగకరమయిన పెట్టుబడిదారీ పరిశ్రమలను, వ్యాపారాలను ప్రభుత్వ కార్య నిర్వహణశాఖ పెత్తనంలోనూ, ప్రభుత్వం చేతిలోని పరిశ్రమల, నాయకత్వం ద్వారానూ, కార్మికుల పర్యవేక్షణ క్రిందనూ ఆదుపులో వుంచి వానిలోగల ఉపయోగకరలక్షణాలను వినియోగంలో పెడుతుంది. జాతీయ క్షేమానికీ, ప్రజల జీవనానికీ వుపయోగం కాని దుర్లక్షణాలను నిరోధిస్తుంది. పెట్టుబడిదారీ పరిశ్రమలూ, వాణిజ్యమూ ప్రభుత్వాధీన ఆర్థిక వ్యవస్థలోకి మార్పు చెందేటందుకై ప్రోత్సాహం ఇస్తుంది. దారిచూపుతుంది. మెట్టు మెట్టుగా పెట్టుబడిదారుల హక్కు ప్రజల హక్కుగా మార్పుచెందేటట్లు తోడ్పడుతుంది.

ప్రజల ప్రయోజనాలను భిన్నపరచడంగాని, సామాజిక ఆర్థిక విధానాన్ని తలక్రిందులు చేయడంగాని, జాతీయార్థిక ప్రణాళికను భిన్నపరచడంగాని చేయరాదని పెట్టుబడిదారులను ప్రభుత్వం హెచ్చరిస్తూంది.

ప్రతి పౌరునికీ పని కల్పించే బాధ్యతను తీసుకొంటూ నవచైనాలో "పని చేయగల ప్రతివ్యక్తికీ పనిచేయడం అనేది ఒక గౌరవం" అని వ్రాసింది.

నవచైనా ప్రజాతంత్ర ప్రభుత్వం స్థాపించిన మొదలు సోషలిస్టు వ్యవస్థ ఏర్పడేవరకూ వున్న సంధికాలంలో స్వాధీనంచేసుకున్న బాధ్యతలు రాజ్యాంగ చట్టం పీఠికలో పేర్కొనబడ్డాయి.

"ఈ సంధి దశలో మొట్టమొట్టగా దేశాన్ని సోషలిస్టు పద్ధతులపై పారిశ్రామికంగా పునర్నిర్మాణం చేయటమే మా కర్తవ్యం. అదు సోషలిస్టు వ్యవస్థల నిర్మాణమే. ఇది మన ప్రభుత్వ నీతి." అనేది ప్రభుత్వ నీతి. జాతీయ సంక్షేమానికీ, ప్రజల జీవనాధారానికి ఉపయోగకరమయిన పెట్టుబడిదారీ పరిశ్రమలను, వ్యాపారాలను ప్రభుత్వ కార్య నిర్వహణశాఖ పెత్తనంలోనూ, ప్రభుత్వం చేతిలోని పరిశ్రమల, నాయకత్వం ద్వారానూ, కార్మికుల పర్యవేక్షణ క్రిందనూ ఆదుపులో వుంచి వానిలోగల ఉపయోగకరలక్షణాలను వినియోగంలో పెడుతుంది. జాతీయ క్షేమానికీ, ప్రజల జీవనానికీ వుపయోగం కాని దుర్లక్షణాలను నిరోధిస్తుంది. పెట్టుబడిదారీ పరిశ

1954 జూన్ 21 సోమవారం
యి. సంవత్సరం
జ్యేష్ఠ బహుళ
పంచమి ప. 3 – 47
ధనిష్ఠ సా. 4 – 47

విశాలాంధ్ర

21-6-54 సోమవారం

గౌతేమాలాపై యుద్ధం

లాటిన్-అమెరికన్ రాజ్యమైన గౌతేమాలాపై జరిగే యుద్ధాన్ని అమెరికా యే రెచ్చగొట్టి దనడానికి కావలసినంత సాక్ష్యాధారం ఉంది.

లాటిన్ అమెరికాలో అమెరికన్ గుత్త వ్యాపారస్తుల పెట్టుబడులు 1897 నుంచి 1952 వరకు ఎలా పెరుగుతూ వచ్చాయో యీక్రింది లెక్కలు తెలియజేస్తున్నాయి.

1897 లో 30 కోట్ల డాలర్ల విలువగల అమెరికన్ పెట్టుబడులు 1919 నాటికి 200 కోట్ల డాలర్లకు. 1943 నాటికి 280 కోట్ల డాలర్లకు, 1950 నాటికి 470 కోట్ల డాలర్లకు, 1952 నాటికి 570 కోట్ల డాలర్లకు హెచ్చాయి. (అమెరికన్ ప్రభుత్వ వ్యాపార శాఖ ప్రచురించిన లెక్కలు.)

ప్రపంచంలో ఏ ప్రాంతంలోనూ లేనన్ని అమెరికన్ పెట్టుబడులు లాటిన్ అమెరికాలో ఉన్నాయి.

ఈ ప్రాంతంలో అపారమైన సహజ సంపద ఉంది వ్యాపార పంటలు విస్తారంగాపండుతాయి. వీటన్నిటిపైన అమెరికన్ బ్యాంకులు. గుత్త వ్యాపార సంస్థలు పెత్తనం సంపాదించి కోటానుకోట్లు లాభం సంపాదిస్తున్నాయి ఉదాహరణకు బ్రెజిల్, కొలంబియా మొదలైన దేశాల్లో పెద్దపెద్దకాఫీతోటలూ, క్యూబా డొమినికన్ రిపబ్లిక్కులలో చెరకుతోటలూ, వెనిజులాలో పెట్రోలు గనులూ గౌతేమాలా, హోండురాస్ మొదలైన మధ్య అమెరికన్ రిపబ్లిక్కులలో పండ్ల తోటలూ అమెరికన్ కోటీశ్వరుల పెత్తనం క్రింద ఉన్నాయి. పెద్ద పెద్ద అమెరికన్ బ్యాంకులూ వ్యాపార సంస్థలు ఎగుమతి వ్యాపారాన్ని తమ చెప్పుచేతల్లో పుచ్చుకొని లాటిన్ అమెరికా దేశాల అభివృద్ధికి ఆటంకపరుస్తున్నాయి. ఉదాహరణకు గౌతేమాలా హోండురాస్ మొదలైన దేశాల్లో పండ్ల ఎగుమతి వ్యాపారమంతా యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ అను అమెరికన్ గుత్త వ్యాపారసంస్థ చేతుల్లో ఉంది.

లాటిన్ అమెరికా దేశాల్లో అమెరికన్ పెట్టుబడులమీద వచ్చేలాభాలరేటు అమెరికాలో లభించే రేటుకంటె రెట్టింపు ఎక్కువ. పెట్టుబడిమీద 100 కి 9000 వరకూ కూడ లాభాలు వచ్చే సందర్భాలున్నాయంటే, అమెరికన్ గుత్త వ్యాపారస్తుల దోపిడీ ఎంత కర్కశ రూపంలో సాగుతూందో తెలుసుకోవచ్చు.

అమెరికన్ కోటీశ్వరులీ విధంగా లాటిన్ అమెరికన్ దేశాల సంపదను కొల్లగొట్టుకొంటూండడంవల్ల అవి ఆర్థికంగా ఎంతో వెనుకబడియున్నాయి. వ్యవసాయాన్నిగాని, పరిశ్రమలనుగాని అభివృద్ధి చేసుకొనే అవకాశం ఆ దేశాలకు లేదు. అమెరికా క్రింద అవి వలస దేశాలుగా పడి ఉన్నాయి. ప్రజలు నిత్య దారిద్ర్యంతో, నిరుద్యోగంతో కుమిలిపోతున్నారు.

ఈ పరాధీన స్థితి నుంచి బయటపడ్డానికి, అమెరికా చెలాయించే గుత్తాధికారాన్ని పడగొట్టడానికి గౌతేమాలావంటి కొన్ని దేశాల ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకొన్నాయి ఉదాహరణకు గౌతేమాలా ప్రభుత్వం 1952లో యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ స్వాధీనంలో ఉన్న లక్ష హెక్టేర్ల భూమిని (1 హెక్టేరు 2½ యకరాలతో సమానం) లాక్కుని కూలీ రైతులకు పంచి పెట్టింది. బొలీవియా తగరపు పరిశ్రమను జాతీయం చేసింది. బ్రెజిల్ విదేశీయుల ప్రమేయం లేకుండా పెట్రోలు పరిశ్రమను సొంతంగా నడపడాని కొక శాసనం చేసింది. చిలీలో రాగి గనులన్నిటినీ జాతీయం చేయాలనే ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది.

ఈ విధంగా లాటిన్ అమెరికన్ రాజ్యాలు స్వతంత్రమైన ఆర్థిక విధానాలను రూపొందించుకోవడం అమెరికన్ పాలక వర్గానికి కన్నెర్ర కలిగించింది. తన చెప్పుచేతల్లో ఉన్న యితర లాటిన్ అమెరికన్ రాజ్యాల సహాయంతో దండయాత్రలను రెచ్చగొడుతోంది. 1945 లో వెనిజులా, 1946 లో ఈక్వెడార్, 1947 లో చిలీ, 1948 లో కోస్టారికా, పెరూ, వెనిజులా, 1949 లో కొలంబియా, 1951 లో బొలీవియా, 1952 లో క్యూబా, 1953 లో తిరిగి కొలంబియా – యిట్టి దండయాత్రలకు లోనయాయి. గౌతేమాలాలో 1946 – 1950 మధ్య 30 సార్లు యిలాంటి దండయాత్రలకు కుట్రలు జరిగాయి. ప్రతి దండయాత్ర అమెరికా అనుకూలుర పదవీ స్వీకారంతో అంతమవుతూ వచ్చింది.

ఇప్పుడు గౌతేమాలాలో ప్రారంభమైన యుద్ధం కూడా అలాంటిదే

గౌతేమాలావంటి రాజ్యాలలో సైనిక కుట్రలను రెచ్చగొట్టడానికి అమెరికా నాలుగైదు మార్గాలుగా సర్వసన్నాహాలు చేస్తూంది; గత మార్చి నెలలో అమెరికా, లాటిన్ అమెరికా దేశాల సంయుక్త సమావేశం కరకాస్ జరిగినప్పుడు అమెరికా ప్రతిధి "కమ్యూనిస్టు వ్యతిరేక" తీర్మాన మొకటి చర్చకు ప్రతిపాదించాడు. దాని ప్రకారం లాటిన్ అమెరికాలో ఏ ప్రభుత్వమైనా అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే, లేదా ఏ రాజకీయసంస్థ అయినా అమెరికాకు యిష్టంకాని కార్యకలాపాల్లో పాల్గొంటే, అట్టి దేశం యొక్క ఆంతరంగిక వ్యవహారాల్లో "సమిష్టి జోక్యం" కలిగించుకోవచ్చు. మరోమాటలో చెప్పాలంటే, అలాంటి రాజ్యాన్ని సైనికచర్య ద్వారా లొంగదీసుకోడానికి అమెరికాకు హక్కు ఉంటుంది.

ఈ తీర్మానాన్ని డుల్లెస్ స్వయంగా ప్రవేశపెట్టాడు. దాన్ని ఆమోదించవలసిందని అందరికీ విజ్ఞప్తి చేశాడు. గౌతేమాలా ప్రతినిధి యీ తీర్మానానికి వ్యతిరేకంగా వోటుచేశాడు. అర్జంటైనా, మెక్సికో ప్రతినిధులు తటస్థంగా వున్నారు. అమెరికను తొత్తుల మెజారిటీ ఓటుతో తీర్మానం ఆమోదించబడింది.

ఒరిస్సా సరిహద్దు సమస్య

ప్రజాస్వామ్య పద్ధతిపై పరిష్కరించాలని గంజాం జిల్లా కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

బరంపురం, జూన్ 16

గంజాం జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దుతి కృష్ణపండా దిగువ ప్రకటన చేస్తున్నారు:

జూన్ 7 వ తేదీన జరిగిన బరంపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బరంపురం, భత్రపురం మొదలైన ప్రాంతాలు ఆంధ్ర రాష్ట్రంలో చేర్చబడాలనే మెజారిటీ వారి తీర్మానం ఆమోదించబడింది. ఈ సభ్యులకోర్కెకు ప్రత్యేకించి గంజాం జిల్లా యావత్తూ ఒరిస్సారాష్ట్రంలో చేర్చబడాలని కౌన్సిల్ కోరింది. ఆ సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సభ్యుడు కమ్యూనిస్టుపార్టీ దృక్పథాన్ని వివరించకపోవడంవల్ల ప్రజల్లో కొన్ని గందరగోళాలు ఏర్పడ్డాయి. అందువల్ల యీ విషయంలో మా అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పవలసియుంది.

ప్రజాస్వామిక పద్ధతి అవలంబించాలి

పాత గంజాంజిల్లాను పూర్తిగా ఒరిస్సాలో కలపాలనడం న్యాయవిరుద్ధం, ప్రజాస్వామ్య వ్యతిరేకం అని కమ్యూనిస్టుపార్టీ భావిస్తోంది. భాషా రాష్ట్రాల ప్రాథమిక సూత్రానికే ఇది విరుద్ధం. ఒరిస్సాలో యింతవరకు బాధ్యతగల ప్రజాసంస్థలేవీ - ఉత్కళ సమ్మేళనంతో సహా - పాత గంజాం జిల్లా యావత్తూ ఒరిస్సాకు రావాలని కోరియుండలేదు. ఇతర జాతుల ప్రజలు అల్పసంఖ్యాకులుగా నివసించే విస్తృత ప్రాంతాలను మరొక భాషారాష్ట్రంలో చేర్చితే, భాషారాష్ట్రాల ఉద్దేశమే భగ్నమవుతుంది. భాష, సంస్కృతి విషయంలో ఏకప్రాంతాలుగా ఉన్న ప్రదేశాలను కలిపి యిప్పటున్న రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలనే సర్వజనామోదిత సూత్రం మాకు ఆధారం. రాష్ట్ర సరిహద్దులను నిర్ణయించేటప్పుడు కేంద్రమాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. అల్పసంఖ్యాకులు ఏభాష మాట్లాడుతారో ఆ భాషా రాష్ట్రానికని ఆనాలోచించి నిర్ణయించే అందులోనే దాన్ని చేర్చాలి. న్యాయసమ్మతమైన యీ సూత్రాన్ని కేంద్రంలోని ప్రజాస్వామ్య వాదులంతా ఆమోదిస్తారని మేం విశ్వసిస్తున్నాం.

అభిప్రాయ స్వాతంత్ర్యం అవసరం

ఈ సందర్భంలో మేమొక విషయాన్ని స్పష్టంచేయాలి. కొంతమంది ఆంధ్రకాన్సిలర్లు బరంపురం, భత్రపురం ఆంధ్రరాష్ట్రానికి చెందాలని కోరారు. ఈ కోర్కెకూడా న్యాయవిరుద్ధం, ప్రజాస్వామ్య వ్యతిరేకం అని మా అభిప్రాయం. మేము యీ అభిప్రాయంతో ఏకీభవించలేదు. అయితే, ఆంధ్ర కౌన్సిలర్లు తమ కోర్కెను తెలియజేసుకోడానికి హక్కేలేదని వాదించడం సరికాదని మా అభిప్రాయం.

రాష్ట్ర పునర్నిర్మాణం వంటి అత్యంత ప్రధానమైన సమస్యపై తమ అభిప్రాయాలను అవి ఎంత న్యాయవిరుద్ధమని మనం భావిస్తున్నప్పటికీ ప్రజల ముందుంచడం ప్రతిపౌరుని హక్కు.

వివాదగ్రస్తమైన విషయాలపై చర్చలు జరపేటప్పుడు ప్రజాస్వామ్యవాదులంతా కొన్ని ప్రజాతంత్ర సంప్రదాయాలను కట్టుబడి యుంటానని మేము ఆశిస్తున్నాం. ఒరియా రాష్ట్రానికి అనుకూలమైన ప్రాంతాలను మరి మేలా కోరుతున్నామో, అలాగే ఇతరులు కూడా తమ రాష్ట్రాలకు అనుకూలమైన ప్రాంతాలను కోరడానికి హక్కు వుందని మనం గుర్తించాలి. అప్పుడే, భాషాప్రాతిపదికపై రాష్ట్రాలు పూర్వభేదంతో సమస్యా ప్రజాతంత్ర వాతావరణంలో చర్చించగల్గుతాం.

తూర్పు బెంగాల్‌లో మాజీ మంత్రి అరెస్ట్

కలకత్తా, జూన్ 19

గద్దెనుంచి ఫజ్లుల్ హక్ మంత్రివర్గంలో సభ్యుడైన యూసుఫ్ అలీ చౌదరి (మోహన్ మియా) ఇవాళ అరెస్టు చేయబడ్డాడు.

పాకిస్తాన్ పీనల్ కోడ్‌లోని 409 వ సెక్షన్ ప్రకారం ఈయన ఢాకాలో అరెస్టు చేయబడ్డాడు. కాని, తర్వాత 5 వేల రూపాయల జామీనుమీద ఈయన్ని వదలేశారు.

ఈయన గృహాన్నీ, ఆఫీసు నూ కూడ పోలీసులు సోదా చేశారు.

ఈ యన ఇదివరకు కొంతకాలం తూర్పు బెంగాల్ ముస్లిం లీగ్ ప్రధాన కార్యదర్శిగా కూడ పనిచేశాడు.

అఖిలభారత రైల్వే వినియోగదారుల సలహా సంఘం

పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహం గారికి సభ్యత్వం

విజయవాడ, జూన్ 18

అఖిలభారత రైల్వేవినియోగదారుల సలహా సంఘంలో 1954 సంవత్సరానికి సభ్యులుగా ఉండుటకు అంగీకరించవలసిందని, పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహంగారిని రైల్వే మంత్రివర్గం కోరగా శ్రీ నరసింహంగారు అందుకు తమ అంగీకారాన్ని తెలిపారు.

తూర్పు బెంగాల్‌లో నవర్నర్ పరిపాలన విధింపబడిన తర్వాత గాజ్ ఖాసీ ప్రాంతం ఇతరభాగాలు ప్రజాసంరక్షణ చట్టంక్రింద తొమ్మండుగురిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

పరస్పరం సమాచారం ప్రయోజనకరం గాదు

అమెరికా ప్రతినిధికి చౌ-ఎన్-లై హితవు

జెనీవా, జూన్ 18

నేడు జెనీవాలో ఇండోచైనా సమస్యపై తొమ్మిదిగురు రాజ్యాల రహస్య సమావేశం పదిహేనవ మారు సోవియటు విదేశాంగ మంత్రి మోలటావ్ అధ్యక్షతన జరిగింది.

ప్రారంభంలో అమెరికా ప్రతినిధి వర్గ నాయకుడు వాల్టర్ బెడెల్ స్మిత్ ఉపన్యసిస్తూ బుధవారం నాడు చైనా ప్రధాని చేసిన సూచనలు "ఆసంగతం"గా వున్నాయన్నాడు. వానిని "ఆమోదించలేమ"న్నాడు.

మోలటావ్ "ఉభయులూ అంగీకరించగల విషయాలు ఎదురుగా కనిపిస్తూండగా ఎందుకింతకంగారు?"-అని ప్రశ్నించాడు.

బ్రిటిషు ఫ్రెంచి ప్రతినిధులు అమెరికన్ ప్రతినిధి దృక్పథంతో ఏకీభవించక చౌ ఎన్ లై ప్రణాళికలో అంతర్గతంగ గల హంగులన్నిటినీ లేపటి సమావేశంలో వానిపై చర్చలు జరగాలనీ కోరారు.

చౌ-ఎన్-లై ఎకసక్కెం చేస్తూ బుధవారంనాడు తన ప్రతిపాదనలను బెడెల్ స్మిత్ "సుసంగతం"గా వున్నాయన్న మాటను గుర్తుతెచ్చి ఈ వైరుధ్యం ఎలా వచ్చింది అని ప్రశ్నించాడు.

ఈవారం ప్రారంభంలో వియత్మిన్ ఉపప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ ప్రతిపాదించిన సమాచారనలనుబలపరుస్తూ చౌ-ఎన్-లై సైనిక చర్చలతో పాటుగా, రాజకీయ చర్చలుకూడా జరగాలన్నాడు.

ఈయన ఈ సందర్భంలో రెండు విషయాలు గుర్తుంచుకోవాలన్నాడు.

1. లావోస్‌లోనూ, కంబోడియాలోను స్థానిక ప్రజల ప్రతిఘటనోద్యమాలయిన పాథెట్ లావోస్, ఖ్మేర్ లను గుర్తుంచుకోవాలి.

2 యుద్ధకాలంలో ఇండోచైనాకు ఫ్రెంచి సేనలు వచ్చాయే, లావోస్, కంబోడియాలలోకి వియత్మిన్ బలంట్లు వచ్చారు.

ఇండోచైనా యుద్ధవిరమణపై ఐ.నా.స. పర్యవేక్షణను అంగీకరించము అనిఆయన అన్నాడు యుద్ధవిరమణమూడు రాష్ట్రాలలోనూ ఒకేసారి జరగాలనీ, లేకుంటే మరల యుద్ధం బయలుదేరే ప్రమాదం వున్నదనీ చౌ-ఎన్-లై అన్నాడు. లావోస్, కంబోడియాల నుంచి మాత్రమేగాక మూడు రాష్ట్రాల నుంచి కూడ విదేశసైన్యాలు తొలగ వలసిందే నన్నాడు.

తన ప్రతిపాదనలు సుస్పష్టంగా వున్నాయంటూ చౌ-ఎన్-లై ఇల్లా అన్నాడు.

"మీరు సవాళ్ళమీద సవాళ్ళు విసురుతే మేమూ ఆ సవాళ్ళు చేయవలం. తెగతెంపులులేని చర్చలే గానికి ఫలితం కలవు. దానివల్ల ప్రయోజనం లేదు."

వియత్మిన్ ఉపప్రధాని డాంగ్ మాట్లాడుతూ గతంలో వియత్నామ్ నుంచి కొద్దిగురుని బలంట్లు లావోస్, కంబోడియాలకు వెళ్ళి పనిచేశారనీ, వారి నిదివరలోనే పిలిపించి వేశామనీ, ఇంక మిగిలినవారెవరన్నవుంటే వారిని కూడా తీసుకునిపోతామనీ అన్నాడు.

తర్వాత లావోస్, కంబోడియా ప్రతినిధుల్ల నాయకులిద్దరూ తమ తమ రాష్ట్రాలపైకూడా ఈభేదాభిప్రాయాలపై చర్చలు జరగాలన్నారు.

చైనా బడ్జెటులో ప్రాజెక్టుల ప్రాధాన్యం

హాంగ్‌కాంగ్, జూన్ 18

నిన్న చైనాప్రభుత్వం 1954-55 బడ్జెటును ప్రకటించింది. బడ్జెటు మొత్తం ఖర్చులో నూటికి 21 వంతులు మాత్రమే రక్షణ వ్యవహారాలకు కేటాయించారట్లు సమాచారం వార్తాసంస్థ ప్రకటించింది.

బడ్జెటులో 60 వంతులు ప్రాజెక్టులు పరిశ్రమల నిర్మాణానికీ, సాంఘిక భద్రతా వినియోగించబడుతుంది. మిగిలింది పరిపాలనాశాఖకూ, ఇతర చిల్లర శాఖలకూ వినియోగించబడుతుంది.

పరిశ్రమలమీద నిరిటికిన్న నూటికి 26 వంతులు ఎక్కువ ఈఏడాదిఖర్చుచేస్తున్నారు. పరిశ్రమలపైఖర్చుచేసేసొమ్ములో నూటికి 78.3 వంతులు భారీ పరిశ్రమలయిన బొగ్గు, విద్యుత్తు, పెట్రోలియం, లోహాలు, గనులు మరియు వస్తువులు, యంత్రనిర్మాణ పరిశ్రమలపై ఖర్చు చేయబడుతుంది.

తేలికపరిశ్రమపై ఖర్చుచేసే సొమ్ముకూడా స్వల్పం కాదని సమాచార వార్తాసంస్థ ప్రకటిస్తూంది.

దేశవ్యాప్తంగా ముల్కీ నిబంధనలు తయారుచేయడానికి కేంద్రం ఆలోచన

హైదరాబాద్, జూన్ 18

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకే విధమైన ముల్కీ నిబంధనలు తయారు చేయడానికి ఆలోచిస్తున్నట్లు హైదరాబాద్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

ప్రస్తుతం వివిధ రాష్ట్రాలలో వ్యక్తులకు ఉద్యోగాలిచ్చేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ముల్కీలకు ప్రాధాన్యత యిస్తున్నాయి.

1952లో హైదరాబాద్‌లో ముల్కీ ఆందోళన జరిగినప్పుడు ప్రభుత్వం ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి, భారత రాజ్యాంగాని కనుగుణ్యంగా ముల్కీ నిబంధనలను సవరించ వలసిందని ఆదేశించింది. ఇంతవరకు ప్రభుత్వోద్యోగులుదాఖలుచేసుకున్న ముల్కీ సర్టిఫికేట్లు మంచిచెడ్డలను పరిశీలించడానికి హైదరాబాద్ ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉద్యోగిని కూడా నియమించింది.

ఈ పరిశీలన ఫలితంగా షుమారు డజను ముల్కీ సర్టిఫికేట్లు రద్దుచేయబడ్డాయి. వాటిని దాఖలుచేసిన ఉద్యోగులు ఉద్యోగాల నుంచి తొలగింపబడ్డారు.

ముల్కీ నిబంధనలు కేంద్రం యొక్క, పార్లమెంటుయొక్క అధికారాలకు సంబంధించిన విషయమనీ, అందుచేత రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా నిబంధనలు తయారు చేయకూడదనీ కేంద్ర ప్రభుత్వం తెలియజేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు చెప్పారు. తత్ఫలితంగా మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసులు అమలుజరపబడలేదు. పాత నిబంధనలే అమల్లో ఉన్నాయి.

వీటి ప్రకారం 'ముల్కీ' అంటే హైదరాబాద్ రాష్ట్రంలో జన్మించి అయినా ఉండాలి; లేదా 15 సంవత్సరాల ఆ రాష్ట్రంలో నివసించియైనా ఉండాలి.

'ఉస్మానియా' భవిష్యత్తు నిర్ణయ కమిటీ సమావేశం

వచ్చే నెల 3 వ తేదీన

హైదరాబాద్, జూన్ 19

ఉస్మానియా యూనివర్సిటీ భవిష్యత్తును నిర్ణయించేందుకు ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన కమిటీ జులై 3 వ తేదీన హైదరాబాదులో ప్రథమసారిగా సమావేశం కాబోతున్నదని కమిటీ అధ్యక్షులు, అలీగఢ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు, అయిన డాక్టరు జకీర్ హుసేనుగారు పి. టి. ఐ. విలేకరితో అన్నారు.

శ్రీ హుసేను మాట్లాడుతూ యీ కమిటీ సంవత్సరం క్రితమే ఏర్పడింపబడినా ఇంతవరకు సమావేశం కాలేదనీ ఉస్మానియా యూనివర్సిటీ దక్షిణాదికి కేంద్ర విశ్వవిద్యాలయంగా ఉండాలా లేక రాష్ట్ర విశ్వవిద్యాలయంగా ఉండాలా అన్న విషయాన్ని తేల్చటమే కమిటీ ఉద్దేశ్యమనీ అన్నారు.

లోగడ ఆచార్య నరేంద్రదేవ్ ఈ కమిటీకి అధ్యక్షులుగా వుండి అనారోగ్య కారణాలవల్ల అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. ఇటీవలనే శ్రీ హుసేను అధ్యక్షులుగా నియమించబడ్డారు. 'ఉస్మానియా' వైస్ ఛాన్సలర్ డాక్టరు యస్. భగవంతంగారు ఈ కమిటీకి కార్యదర్శి పదవిని నిర్వహిస్తారు.

అమెరికా సైనిక నిపుణుల పరారీ

వియత్మిన్‌లతో చేరారని వూహ

సైగాన్, జూన్ 18

ఇండోచైనాలో ఫ్రెంచి సైన్యాలకు సహాయంగా పంపిన 200 మంది అమెరికన్ వైమానిక సాంకేతిక నిపుణులలో 5 గురు తప్పించుకొని వియత్మిన్‌ల ప్రాంతాలకు వెళ్ళిపోయారు.

ఈ సెలతో ఈ వైమానికుల వ్యవధి పూర్తి అవుతుంది.

తూర్పు విమానాశ్రయంలో పని చేస్తున్న ఈ అమెరికా సాంకేతిక నిపుణులు సోమవారం మధ్యాహ్నం ఎవ్వరితో చెప్పకుండా క్యాంపునుంచి బయలుదేరారు. అక్కడి నుంచి ఒక మైలులోవున్న సముద్రం వొడ్డుకు చిన్న ట్రక్కులో వెళ్ళారు. అక్కడి నుంచి వియత్మిన్‌ల స్వాధీనంలోవున్న వేపుగా వెళ్ళిపోయారనీ, వారిపోయిన తెలియరాదనీ వియత్నామ్ వుద్యోగి చెప్పాడు.

తెలుగులు

రైల్వేశాఖలో ఆంధ్రులకు ఉద్యోగాలు

మహాశయా!

2600 మైళ్ల పొడవున ఆంధ్రలో వ్యాపించిఉన్న సదరన్ రైల్వేలైను విజయవాడ, సికింద్రాబాద్, మద్రాస్ కేంద్రాలుగ విడదీయబడి, ఉద్యోగుల దరఖాస్తులు పరిశీలించుటకు, కాండిడేట్లను ఎంచుకొనుటకు ఏర్పాటు చేయబడివుంది. కాని రైల్వే సర్వీస్‌కమిషన్ లోనిముగ్గురు సభ్యులలో ఆంధ్రరాష్ట్రం విడిపోయిన అనంతరమైనా ఒక్కరు కూడా ఆంధ్రులు నియమించబడలేదు. ఇందువలన ఉద్యోగాల విషయంలో ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయం చాల విపరీతంగాఉంది. ఇటీవల జూనియర్ గుమాస్తాల ఉద్యోగాలు మూడవ తరగతి ఉద్యోగాలు కాళీ వచ్చినపుడు అనేకమంది ఆంధ్రులు దరఖాస్తులు పెట్టారు. ఇంటర్వ్యూలకువెళ్లారు. కాని ఫలితం ఈఉద్యోగాలలో నూటికి 5 వంతులు మాత్రం ఆంధ్రులు కివ్వబడ్డాయి. ఆంధ్రేతరులే ఈఉద్యోగాలకు ఎక్కువ తీసుకోబడ్డారు. అందుచేత ఆంధ్ర ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకొని ఆంధ్రులకు తగు న్యాయం జరుగునట్లు చూడాలి. త్వరలోనే 800 మంది రైల్వేశాఖ గుమాస్తాల స్థానాలకు అభ్యర్థులను ఎన్నుకొనబోతున్నారు. ఇందులో 420 స్థానాలు సదరన్ రైల్వేకు కేటాయించబడ్డాయి. అందుచేత ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు ఆంధ్రులనే ఉద్యోగాలకు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు,
అడిపిరాల పాపారావు,
బి. ఎ. బి. ఎల్., వకీలు,
రాజమండ్రి.

8వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలు

మహాశయా!

స్కూళ్లలో చదివిన 8వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలు వచ్చి ఇప్పటికి పదిరోజులైనా, ప్రైవేటుగ చదివి పబ్లిక్ పరీక్షకు కూర్చున్న వారి ఫలితాలు ఇంతవరకు రాలేదు. ఇందువలన ట్రెయినింగ్ స్కూళ్లలో చేరవలసినవారికి సీట్లు దొరకవేమోనని చాలా ఆందోళన పడుతున్నారు. అందుచేత వెంటనే ప్రైవేటు విద్యార్థుల ఫలితాలుకూడా వెంటనే ప్రకటించునట్లు ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

ఇట్లు,
మండవ బాపయ్య చౌదరి,
(ఎం. ఎస్. ఎ.)
గురజాల

కొలనుకొండ రైల్వే స్టేషన్‌కు ప్లాట్‌ఫారం

మహాశయా!

బెజవాడనుండి మద్రాసుకు పోవు లైనులోనున్న కొలనుకొండ రైల్వేస్టేషనులో ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రైల్వే స్టేషనుకు ప్లాట్‌ఫారము లేకపోవడంచేత, ముసలివాళ్ళు, పిల్లవాళ్ళు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు చాలా ప్రమాదంగా వున్నది. ఈ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధిజేసి ప్లాట్‌ఫారముకట్టి ప్రయాణీకులకు సౌకర్యము కలుగజేయవలయునని ప్రభుత్వము వారిని కోరుతున్నాను.

ఇట్లు,
చిట్టేల ప్రకాశరావు,
ఆత్మకూరు

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి శుక్రవారం నాడు బెంగుళూరు చేరుకున్నాడు. పంచవర్ష ప్రణాళిక ఖర్చుగతిపై ఆయన మైసూర్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు.

పాకిస్తాన్ రాజ్యాంగంలో మార్పులు

కరాచీ, జూన్ 19

పాకిస్తాన్ కేంద్రంలోని ఎగువ సభను యికనుండి 'సెనెట్' అనీ, ఆ సభాధ్యక్షుడిని 'ఛాన్సెలర్' అనీ, వ్యవహరించాలని పాకిస్తాన్ శాసనసభ ఈ వేళ అంగీకరించింది.

అలాగే, 'దిగువసభ'ను 'ప్రతినిధుల సభ'గానూ, ఆ సభాధ్యక్షుడిని 'స్పీకర్' అని వ్యవహరించాలని సూచించిన తీర్మానాన్నికూడా పాకిస్తాన్ శాసన సభ అంగీకరించింది.

పాకిస్తాన్ రాజ్యాంగానికి సూచించబడిన యీ సవరణల ప్రకారం పాకిస్తాన్ ప్రభుత్వాధిపతి 'ప్రెసిడెంట్' అని పిలువబడతాడు; రాష్ట్రాలకు యిదివరకటిలా గవర్నరే అధికారులుగా వుంటారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉచిత వేతనాల సౌకర్యం

అమలు జరపాలని అభ్యర్థన

కర్నూలు, జూన్ 19

వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షులు శ్రీ యస్. శంకరయ్య, వాల్మీకి సంఘ కార్యదర్శి శ్రీ టి. బాయినగాన్లు ప్లాన్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టరు శ్రీ డి. యస్. రెడ్డిగారిని కలుసుకొని, ఒక విజ్ఞాపిత్రం సమర్పించారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఇవ్వబడిన ఉచిత వేతనాల సౌకర్యం అనేక స్కూళ్ళలోను, కాలేజీలలోను అమలు జరుపబడుటలేదనీ, షెడ్యూల్డు జాతుల విద్యార్థులకు కూడా 1945 – 52 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం యీ ఉచిత వేతనాల సౌకర్యం వర్తింపజేయాలని రాయబారులు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ప్రయోజనం అట్టడుగు కాలేజీలలో కొన్ని సీట్లు కేటాయించాలని కూడా వారు కోరారు.

సైకోర్కెలను గురించి ఆలోచించి తగుచర్యలు తీసుకోగలమని డైరెక్టరుగారు రాయబారులకు సమాధానం చెప్పారు.

శ్రీ అన్నే వెంకటేశ్వర రావుగారి ఆరోగ్యం

ఏలూరు, జూన్ 19

పశ్చిమగోదావరి జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ అన్నే వెంకటేశ్వరరావు గారినిఇటీవలపోలీసులుఅరెస్టుచేసినందు వల్ల వారినిపాడుపాము కరిచినట్లుఅను మానపడ్డకుయోగం పాఠకులకు విదితమే. వెంకటేశ్వరరావుగారికి ఇప్పుడు కాలు వాపు తగ్గింది. పుండ్లు అట్లాగే ఉన్నాయి. మరొక పక్షంరోజుల వరకూ ఆసుపత్రిలోనే వుంచవలసి వస్తుంది. ప్రస్తుతం పెన్సిలిన్ ఇంజక్షన్లు యిస్తున్నారు.

పోలీసులఅమానుష వైఖరి

నిరసిస్తూ మహిళా సంఘాధ్యక్షురాలి ప్రకటన

భీమవరం, జూన్ 16

పశ్చిమ గోదావరిజిల్లా రైతు నాయకులు శ్రీ అన్నే వెంకటేశ్వరరావుపట్ల పోలీసులు వహించిన అమానుష వైఖరిని నిరసిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీమతి గోకరాజు వెంకాయమ్మగారు యిలా వ్రాస్తున్నారు.

పోలీసు నిర్బంధంలోనున్న పశ్చిమ గోదావరిజిల్లా రైతునాయకులుశ్రీఅన్నే వెంకటేశ్వరరావుగారిని పాము కరచి నప్పటికీ చికిత్స చేయించకపోవడం పోలీసుల యొక్క అమానుషత్వాన్ని తెలియజేస్తుంది. అంతేకాదు; ఈ రాక్షసత్వానికి ప్రభుత్వంకూడా బాధ్యత వహించవలసి వుంటుంది.

ప్రభుత్వాధికారులు ఇప్పుడైనా అది గమనించి పై అమానుష చర్యలకు కారణములవారిని విచారించి శిక్షించాలని కోరుతున్నాను.

తాడేపల్లిగూడెం తాలూకా సర్వోదయ సంఘ కార్యదర్శి నిరసన

తాడేపల్లిగూడెం, జూన్ 16

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా సర్వోదయసంఘ కార్యదర్శి శ్రీ బి. శేషయ్యగారు ఇలా వ్రాస్తున్నారు.

పీడిత ప్రజాసేవలో నిమగ్నులైన శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారి పట్ల పోలీసులు వహించిన అమానుషవైఖరి సహించరానిది. అర్ధరాత్రి సమయంలో పాము కరచి నప్పటికీ ప్రథమ చికిత్స కూడా చేయించక క్రూరంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే శిక్షణ చర్య తీసుకోవాలని పై అధికారులను కోరుతున్నాను.

గుత్తి యర్రగుడి ఫారెస్టు గార్డు అక్రమ చర్యలు

రేంజి ఆఫీసరు విచారణ

పత్తికొండ, జూన్ 15

పత్తికొండ తాలూకా గుత్తి యర్రగుడి ఫారెస్టు గార్డు, వారు ప్రజల నుండి లంచాలు తీసుకుంటున్నారని, భూస్వాములు కట్టెలు సరఫరా చేయుచున్నారని లోగడ ఉప్పరపల్లె గ్రామ రైతులుకూలీలు అటవీశాఖ మంత్రి గారికి ఒక మహజరు పంపించారు.

దాని పై రేంజి ఆఫీసరుగారు విచారణ జరుపుటకు రాగా సాక్ష్యమిచ్చుటకు అనేకమంది రైతులు, కూలీలు వచ్చారు. గుత్తి యర్రగుడి ఫారెస్టుగార్డు, వారు సాగించిన అక్రమ చర్యలకురిచి 4, 5 గురు మాత్రం సాక్ష్యం యిచ్చినపిమ్మట విచారణ సాగించి రేంజి ఆఫీసరుగారు వెళ్ళిపోయారు. ఎంతో దూరంనుండి సాక్ష్యమివ్వాలని వచ్చిన రైతుకూలీలు నిరుత్సాహంతో తిరిగి పోయారు.

కన్యాకుమారి అగ్రంపట్ల గాంధి స్తూపానికి జూన్ 20 న జరుగనున్న శంకుస్థాపన మహోత్సవాన్ని ఫిలిం తీయడానికి కేంద్ర ప్రభుత్వం ఫిలిం డివిజన్ సిబ్బందిని పంపింది.

ఖమ్మంజిల్లాలో మరికొందరు పోలీసుకేసుల కొట్టివేత

వరంగలు జైలునుంచి 16 గురు ప్రజాసేవకుల విడుదల

వరంగలు, జూన్ 18

ఈ నెల 4 వ తేదీన మధిరతాలూకా గొల్లపూడి బస్సు కేసు కొట్టివేస్తూ వరంగలుజిల్లా మేజిస్ట్రేటు 15 మందిని విడుదల జేశారు. ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ లచ్చిరాంపై మోపబడిన పేరేపల్లి కేసునిరాధారమనితీర్పునిస్తూ వరంగలు సెషన్సుజడ్జి ఈ నెల 10 వ తేదీన ముద్దాయి విడుదలకు ఉత్తరువులు జారీ చేశారు.

మూడు నాలుగునెలల నుంచి వరంగలు జిల్లాకోర్టులో ఖమ్మం, మధిర తాలూకాలకు చెందిన 18 మంది ప్రజాసేవకులపై మోపబడిన "గొల్లపూడి కేసు" నమ్మటానికి వీలులేదని ముద్దాయిలు ఇంటికి ముందు చాలకాలం జైలులో వున్నా ఈ కేసు నడుపబడలేదని వరంగలుజిల్లా మేజిస్ట్రేటు తీర్పునిస్తూ 15 మంది ముద్దాయిలను ఈ నెల 4 వ తేదీన విడుదల చేశారు.

వరంగల్లు జిల్లా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ చుండూరి నరసింహారావు, ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కొణిదెన సీతారామయ్య, మల్లెల విశ్వనాథంగారలపై పంకత్సరం నుండి రాయపేట హత్య కేసు నడుస్తున్నందున్ను వీరిని విడుదల జేయలేదు.

పోలీసుల కథనం

1948 డిశంబరు ఆఖరు వారంలో మధిరతాలూకా గొల్లపూడిదగ్గర ఉదయం 7-30 గంటకు సుమారు 50-60 మంది కమ్యూనిస్టులు సాయుధులై వచ్చిబస్సును ఆపుచేసి ప్రయాణీకులనుండి కండక్టరు దగ్గరున్న డబ్బు, టికెట్ పంచ్ లాగుకొని మిట్టపల్లి సత్యనారాయణ, మట్టి కుంట పుల్లయ్య, కాజ వాకభూషణం గారలను చంపుటకు తీసుకొనిపోయి వదిలిపెట్టారని పోలీసుల కథనం.

ఈ కేసు మొత్తం 20 మందిపై పోలీసులు మోపి 18 మందిపై నడిపారు.

ఎఫ్. ఐ. ఆర్. లో ముద్దాయిలు పేర్లు లేవు. వీరంతా రెండు మూడు సంవత్సరాలనుంచి జైలులో వున్నారు. విడుదలైకూడ చాల కాలమయింది. ప్రజ్వరిల్లుతున్న ప్రజా ఉద్యమాన్ని దెబ్బకొట్టడానికి వీరినందరిని అరెస్టుచేసి జైళ్ళకుపంపి ప్రజల్లో భీతావహం కలిగించాలని, కాంగ్రెసు నాయకులు పన్నిన పన్నాగమని తెలుస్తున్నది.

లచ్చిరాం విడుదల

ఇదేభంగా ఇల్లెందు తాలూకా కాలేపల్లి కమ్యూనిస్టు కార్యకర్త అజిమిరా లచ్చిరాంపై మోపబడిన పేరేపల్లి కేసు నిరాధారమని కాకుల స్టేటు మెంట్లు ప్రాసిక్యూషను కథనానికి విరుద్ధంగా వున్నవని ఈనెల 10 వ తేదీన వరంగలు సెషన్సుజడ్జి కొట్టివేస్తూ తీర్పునిచ్చారు.

1950 జూన్ 25 వ తేదీన సాయంత్రం 6 గంటకు 20-30 మంది సాయుధులు శ్రీ లచ్చిరాం నాయకత్వాన పేరేపల్లి గ్రామస్థులైన కిల్లారు వెంకయ్య, పట్టయ్య, అవనూయయ్య ఇండ్లపయి దాడిచేసి తగులబెట్టారని పోలీసుల నేరారోపణ.

దీనిని రెండు కేసులుగా విడదీసి ఆనాటి మిలిటరీకోర్టు రెండు కేసులలో 23 సంవత్సరాల కఠినశిక్ష విధించింది. అప్పటి మిలిటరీ పాలనలో కనీసం వకీలును పెట్టుకోటానికిగూడ అనుమతించబడలేదు.

మరో హత్యకేసు

ఈ శిక్ష అనుభవిస్తున్న సందర్భంలోనే తృప్తిచెందని పోలీసులు, ఇల్లెందు తాలూకా కట్టుగూడెంలో ఒక స్త్రీని సంపాదని శ్రీ లచ్చిరాంపై మరో హత్య కేసును మోపారు. ఇది నిరాధారమని 1953 లోనే వరంగలు జిల్లా మేజిస్ట్రేటు కొట్టివేశారు.

చదవండి!
'ఆంధ్రదర్శిని'
1/8 డెమ్మి సైజులో 1216 పేజీలు
వెల రు. 7-0-0 పోస్టేజి అదనం
ఆధునాతనాలైన ప్రచురణలు లభ్యతరం

విజయవాడలో కొత్త ఆస్పత్రి

త్వరలోనే నిర్మించడానికి ఆంధ్రప్రభుత్వ యోచన

విజయవాడ, జూన్ 20

విజయవాడలో ఆంధ్ర ప్రభుత్వం త్వరలోనే ఒక కొత్త ఆస్పత్రిని నిర్మించాలని సంకల్పించింది. విజయవాడ ఆస్పత్రి సంఘంవారి సహకారంతో నిర్మించనున్న ఈ ఆస్పత్రి విజయవాడ బందరు రోడ్డుమీద ఉంటుంది. ఇందుకుగాను 20 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది.

ఇప్పటి ప్రభుత్వ ఆస్పత్రిని ఈ స్థలానికి మార్చాలనే ప్రతిపాదన కూడా వుంది. అలాకాని పక్షంలో సేవా సంఘంవారు 30 వేల రూపాయిల వ్యయంతో నిర్మించాలనుకున్న ప్రసూతి శాలను వాయిదా వేసుకున్నారు.

విజయవాడజనాభా 30 వేలున్నప్పుడు ప్రభుత్వఆస్పత్రిని నిర్మించారు. ఇప్పుడు జనాభా రెండాపు గందు లక్షలకు పెరిగింది. అందుకని ఆస్పత్రి అభివృద్ధికోసం 1943 లో "విజయవాడఆస్పత్రిసంఘం" అనేపేరుతో ఒకసంఘం ఏర్పడింది. దీనికి శ్రీయుతి కపూర్ అధ్యక్షురాలు; శ్రీ గోవిందరాజులునాయుడు, నరసింహం చౌదరిగార్లు ఉపాధ్యక్షులు; శ్రీ ఎం. ఎస్. శర్మ, కె. నాగభూషణరావు గార్లు కార్యదర్శులు. వీరు 1947 లో విజయవాడ బందరురోడ్డుమీద 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సంపాదించారు.

తాము ముందు 70 వేల రూపాయలు భవన నిర్మాణం కోసం విరాళం ఇవ్వడానికి సిద్ధంగా వున్నట్లు ఈ సంఘంవారు 1951 లో మద్రాసు ప్రభుత్వానికి తెలియపరిచారు. నిర్మాణం ప్రారంభం అయిన తర్వాత 2 లక్షల 30 వేల వరకు వసూలు చేస్తామని వాగ్దానం కూడా చేశారు.

మద్రాసు ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణానికి అప్పు మంజూరుచేసింది. ఈ విషయంలో ఒక తీర్మానంచేసి పంపించవలసిందని సంఘంవారినికోరింది. ఆ కోరిక మేరకు ఆస్పత్రి సంఘంవారు తీర్మానంచేశారు.

ఇప్పుడు ఆంధ్రప్రభుత్వం ఆస్పత్రి సంఘ కార్యదర్శికి ఒక లేఖ వ్రాసింది. సంఘంవారిచ్చే 70 వేల రూపాయల విరాళం లేనుకొంటుకనుక సమ్మతమేనని, కాగా ఆస్పత్రిసంఘంవారు లాగడ తీసిన వాగ్దానం ప్రకారం 2 లక్షల 30 వేల రూపాయలను క్రమంగా వసూలుచేసి ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొంది. ఆస్పత్రి సంఘంవారి విరాళం ఏమూలకూ చాలకపోయినా విజయవాడ ఆస్పత్రి నిర్మాణానికి ప్రత్యేకత చూపిస్తూ ప్రభుత్వం దాన్ని అంగీకరిస్తుందని ఆలేఖలో తెలిపింది.

అందుకని విజయవాడలో కొత్త ఆస్పత్రి నిర్మాణంకోసమని విరివిగా విరాళా లివ్వవలసిందని శ్రీమంతులకు విజ్ఞప్తిచేస్తూ ఆస్పత్రి సంఘం కార్యదర్శి గారు ఒక ప్రకటన చేశారు.

ఖమ్మం తాలూకాలో వెట్టికి స్వస్తి

కంభం, జూన్ 18

ఖమ్మం తాలూకా బయన్నపాడు గ్రామంలోని చాకలి, మంగలి, హరిజనులు ఈనెల 14 వ తేదీ నుంచి ప్రతిఫలం లేకుండా అధికారులకు వెట్టిచేయ నిరాకరించారు.

వెట్టిచేయ నిరాకరిస్తున్నవారిని మీ మాన్యాలు ఊడుతాయని అధికారులు బెదిరిస్తున్నా సరకు చేయటం లేదు.

ఖమ్మం జిల్లా యువజన కన్వెన్షన్

నవాబు టాకీసులో యీనెల 27 వ తేదీన

ఖమ్మం, జూన్ 18

ఖమ్మం జిల్లా యువజన కన్వెన్షన్ ఈ నెల 27 న ఖమ్మంమెట్టులోని నవాబు టాకీసులో శ్రీ నల్లమల ప్రసాదుగారి అధ్యక్షతన జరుగుతుంది.

ఉద్యోగ గ్యారంటీ, కనీస వేతనం, ఉచిత ప్రాథమిక విద్య, నివాస వసతి, విశాలాంధ్ర సాధన మున్నగు అనేక విషయాలు ఈ సమావేశంలో చర్చించబడతాయని, ప్రతినిధి రుసుం పాతిక మాత్రమేనని కన్వీనర్లు శ్రీ మోరంపూడి రంగారావు, శ్రీ అడపాగోపాల కృష్ణమూర్తిగారలు తెలుపుతున్నారు.

రాజోలు

మానుకోటతాలూకా రైతుసంఘ ఆధ్వర్యాన ఈనెల 16 న రాజోలు గ్రామంలో శ్రీ దాసరి వెంకటరాములు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. వరంగలుజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావుగారు ఉపన్యసించారు. ఖమ్మం జిల్లాదళం వారిచే 'సీతారామరాజు' బుర్రకథ చెప్పబడింది. సభకు 1500 మంది ప్రజలు వచ్చారు.

భూస్వామి ఆటకట్టు

ఆక్రమంగా తన పొలానికి నీరు పెట్టుకున్న చినకనకయ్య చర్యపై వ్యతిరేక తీర్పు

ఏలూరు, జూన్ 18

ఏలూరు తాలూకా పెదపాడు (శివారు) నాయుడుగూడెంలో పెద్ద భూస్వామి శ్రీ గారపాటి చిన కనకయ్య తన గ్రామంలోని యితర రైతాంగం న్యాయంగా నీరు పెట్టుకొనే అవకాశం లేకుండా క్రిందనున్న తన పొలాలకు నీరు పెట్టుకొనడం, దానినికాదని ఎవరైనా నీరు పెట్టుకొనడానికి ప్రయత్నిస్తే వారిపై దౌర్జన్యం జరపడం మామూలు.

యీ సంవత్సరం గారపాటి రామశాస్త్రి అను రైతు తన పొలానికి నీరు పెట్టుకొంటుంటే శ్రీ చినకనకయ్య అడ్డుపుగడం దానిమీద రైతు గట్టిగా నిలబడేసరికి పోలీసులను తీసుకురావడం జరిగింది. పోలీసులు వచ్చి రిగాయి దాలపడి కొట్టుకోకుండా చూడటానికి బదులుగా శ్రీ రామశాస్త్రి పొలానికి నీరు వెళ్ళకుండా చేసి భూస్వామియైన చినకనయ్యపొలాలకు నీరు పెట్టడం జరిగింది. పోలీసుల ఈ అక్రమచర్యను రైతాంగం నిరసించుచున్నారు. నిటీదర్శరతులుకతగాయి దాలు వస్తే శాంతిని రక్షించుటకు బదులుగా పోలీసులు ఒకపక్షంవహించి తమంత తాముగా ఒకపక్షంవారి భూములకు నీరుపెట్టడంచూచి చాల ఆందోళన చెందుచున్నారు.

దీనిమీద శ్రీ గారపాటి రామశాస్త్రి పోలీసుల అక్రమ చర్యలను, కనకయ్య అక్రమచర్యలను గురించి జిల్లా కలెక్టరుగారికి రిపోర్టు చేసి విచారించమని కోరారు. అందుకై జిల్లాకలెక్టరు వుత్తరవు ననుసరించి డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారు వచ్చి విచారణ సాగించారు. ఏలూరు శాసన సభ్యులు శ్రీ గారపాటి సత్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ ముంటపర్తి బాబూరావు గారు కూడా విచారణ సమయంలో దర్శన ఉన్నారు. వీరంతా జరిగిన విషయం విచారించి ఆబోనెవద్ద శ్రీరామశాస్త్రి అడ్డువేసికొనుటకు హక్కున్నదని తీర్పు యిచ్చారు. ఈ తీర్పుకు అడ్డులవుటకు శ్రీరామశాస్త్రి చినకనకయ్యగార్ల దగ్గర, ప్రాతిమూలకమైన హామీ తీసికున్నారు. (వి. వి)

వాలంటీరు దళాల ఏర్పాటుకు పిలుపు

గీత కార్మిక సంఘం విజ్ఞప్తి

జూలై 15 వ తేదీనుండి ప్రత్యక్షచర్యకు పశ్చిమ గోదావరి జిల్లాలో సన్నాహాలు

భీమవరం, జూన్ 18

మే 27వ తేదీ అసెంబ్లీతీర్మానానుసారం రామమూర్తి కమిటీ సూచనలను ప్రభుత్వం అమలు జరుపకపోతే జూలై 15 నుండి ప్రత్యక్షచర్య ప్రారంభించాలని, అందుకు కావలసిన వలంటీరు దళాలను వెంటనే ఏర్పరచాలని అధీనసంఘాలకు పిలుపిస్తూ ప. గో. జిల్లా కల్లుగీత కార్మికసంఘంవారు తీర్మానించారు.

ఈ నెల రెండవ వారంలో భీమవరం తాలూకా కొణితివాడలో జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో పైనిర్ణయం చేయబడింది. వివిధతాలూకాలనుండి 80 మంది ప్రతినిధులు, కార్యకర్తలు హాజరయిన ఈ సమావేశానికి శ్రీ గుత్తుల రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్ర కల్లుగీత కార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. దాట్ల, జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జక్కం శెట్టి వెంకటరావు గార్లు మాట్లాడుతూ రాష్ట్రసంఘం పిలుపు మరుగరించి, అందరూ పోరాటానికి సన్నద్ధ కావాలని ఉద్బోధించారు. గౌతు లచ్చన్నగారు ఐక్యాందోళన కార్యక్రమానికి విరుద్ధంగా ఒంటరిగా ప్రారంభించిన సత్యాగ్రహంవలన గీత కార్మికుల శ్రేయస్సుకు హాని కల్గించుతున్నారని అన్నారు.

తరువాత భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకా సంఘ కార్యదర్శులు కూడా తమతమ తాలూకాల రిపోర్టులు యిచ్చారు.

ప్రత్యక్ష చర్య ప్రారంభించుటకు, ఈ దిగువ సూచనలను వెంటనే అమలు జరుపాలని అధీన సంఘాలను ఆదేశిస్తూ సమావేశంవారు తీర్మానించారు.

తాలూకా కమిటీ విస్తృత సమావేశాలు జరిపి, వాలంటీర్లను రిక్రూట్ చేయాలి. (2) రాష్ట్ర ప్రమాణపత్రంపై సంతకాలు సేకరించాలి. (3) తాలూకా, సర్కిల్ యాత్రలు చేయాలి. (4) ప్రత్యక్ష చర్యకు సహాయ నిధి విరివిగా సేకరించాలి.

పశ్చిమ గోదావరిజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ అన్నే వెంకటేశ్వరరావు గారిపై యిటీవల జరిగిన దురాగతం గురించి విచారణ జరిపి అందుకు కారకులను శిక్షించాలని మరొక తీర్మానం చేశారు.

శ్రీ గౌతులచ్చన్న, అంకం వెంకట పతిగారలు తమ వ్యక్తిగతాభిప్రాయతికేక ధోరణికి స్వస్తి చెప్పి వ్యక్తి ఉద్యమం నిర్మాణానికి ముందుకు రావాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

యింతవరకు అరెస్టుయిన గీత కార్మికులను విడుదల చేయాలనీ, ఈలోగా వారిని రాజకీయ ఖైదీల పరిగణించాలనీ కోరుతూ సమావేశంలోతీర్మానించారు.

అనకాపల్లి తాలూకా గీతకార్మికుల సన్నాహం

అనకాపల్లి తాలూకా గీత కార్మిక సంఘం విస్తృత సమావేశం 15 వ తేదీన శ్రీ పిట్ల అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది.

రామమూర్తి కమిటీ సూచనలను జూలై 15 లోగా ప్రభుత్వం అమలు జరుపనిపక్షంలో ప్రత్యక్షచర్యకు దిగవలసివస్తుందని సమావేశంవారు హెచ్చరిస్తూ, అలా జరగకుండా ప్రభుత్వం ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని గుర్తించి అసెంబ్లీ తీర్మానాన్ని అమలుజరపవలసిందని తీర్మానించారు.

ఇంతవరకు మద్యనిషేధ సమస్యపై జైలుపాలైనవారిని విడుదల చేయాలని, విడుదలచేసేవరకు వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

జూలై 26 వ తేదీన అనకాపల్లి తాసీల్దారుకు రాయబారం వెళ్లుటకు తీర్మానించారు.

సోమరాజు ఇంద్రపర్రు గీత కార్మికసంఘ తీర్మానం

తణుకు తాలూకా సోమరాజు ఇంద్రపర్రు కల్లుగీత కార్మిక సంఘ కార్యకర్తల సమావేశమై రామమూర్తి కమిటీ సిఫార్సులను వెంటనే అమలుజేయాలని కోరారు. కల్లు గీత సత్యాగ్రహులను విడుదల చేయాలని కూడా కోరారు.

కల్లుగీత సత్యాగ్రహుల అరెస్టులు

ప్రగడపుట్టుక, జూన్ 16

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం తాలూకా రాజపురం గ్రామంలో శ్రీ ఇంటెనకి కర్రయ్య, శ్రీ మరిడి చెంచయ్యగార్లు ముందుగా పోలీసులకు నోటీసుయిచ్చి, 15 వ తేదీన మేళతాళాలతో వెళ్ళి ఈతచెట్లనుగీసి మద్యనిషేధచట్టాన్ని ఉల్లంఘించారు. కమిటీ ప్రాపీ విజన్ స్టేషను పోలీసులు సత్యాగ్రహులను అరెస్టుచేశారు.

నెలవంకలో

ఈనెల 16 వ తేదీన శ్రీకాకుళం జిల్లా నెలవంకలో శ్రీ తోట ముసలయ్య, పైలెత్త తోగయ్య, తోట నీలయ్యగార్లు మద్యనిషేధచట్టం ఉల్లంఘించుతూ సత్యాగ్రహం చేశారు. పోలీసులు వీరిని అరెస్టు చేశారు.

"విచ్ఛిన్నకులకు మాలో చోటులేదు"

కాకినాడ పీచుకూలీసంఘ ఐకమత్య ప్రదర్శన

కాకినాడ, జూన్ 18

కాకినాడ పీచు కూలీ కార్మికసంఘం జనరల్ బాడీ సమావేశం శ్రీ ఆకుగుల నన్నయ్యగారి అధ్యక్షతను 14 వ తేదీన యూనియన్ ఆఫీసులో జరిగింది.

సమావేశానికి పార్లమెంటుసభ్యులు కాసేటి మోహనరావుగారు, శాసన సభ్యులు శ్రీ పాకా వెంకట్రావు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ దోనేపూడి ధర్మారావు, డా॥ ఎం. కె. విశ్వనాథంగారలు హాజరయ్యారు. యూనియన్ కార్యదర్శి శ్రీ సి. జాన్ గతంలో కార్మికసంఘం సాధించిన విజయాలను వివరిస్తూ యీ మధ్య కొంతమంది వ్యక్తులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తూ ఏవిధంగా చందాలు యివ్వవద్దని ప్రచారం చేస్తున్నారో వివరించారు.

శ్రీ మోహనరావుగారు మాట్లాడుతూ కార్మికులు ఐకమత్యంతోనే లేమ కోర్కెలు సాధించుకోగలరని అన్నారు. ఇంతవరకు కార్మికవర్గ నాయకులుమని కబుర్లుచెబుతూ ఈనాడు కార్మిక సంఘాలను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నవారిని గురించి చెబుతూ వారియొక్క గతచరిత్రను విస్తరంగా వివరించారు. అనంతరం, శ్రీయుతులు పాకా వెంకట్రావు, దోనేపూడి ధర్మారావుగార్లు ప్రసంగించారు.

కార్మికసంఘ సభ్యులలో కొంతమంది, కార్యదర్శి శ్రీ సి. జాన్‌మీద విశ్వాసరాహిత్య తీర్మానం తెచ్చారు. ఆ తీర్మానాన్ని చర్చకు పెట్టగా ఆరుగురు మాత్రమే తీర్మానాన్ని బలపరచారు. సుమారు 260 మంది తీర్మానాన్ని వ్యతిరేకించారు. యూనియన్ కార్యదర్శి సి. జాన్ తిరిగి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

రేడియో

జూన్ 22 మంగళవారం

మద్రాస్(బి) : (270.8 మీటర్లలో) ఉదయము:
6-55 స్వాగతము; 7-0 (తె. వా); 7-15 ఉదయగానము; 12-0 కార్మికులకు; 12-30 మద్రాసు ఎవరలె; 1-0 గీతమాలిక; 1-30 (ఆం. వా); 1-40 గీతమాలిక; 1-50 (తె. వా); 2-30 సారంగ; 6-15 ప్రాంతీయవార్తలు 6-25 లలితగీతము; 6-30 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ, గీతావళి: వి. సరళ; 7-45 వాద్యబృందం; 10-30 సమాప్తి.

హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయము:
6-55 సుప్రభాత్; 7-0 (తె. వా); 7-15 ఉదయగానం; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 12-30 భజనావళి; 12-50 (ము. వా); 1-0 మహిళాసమాజము; 1-45 వీణ; 1-50 (తె. వా); 5-45 గీత్; 6-0 మ. కార్యక్రమం; 6-30 తుమ్రీ; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ, 7-45 (క. వా); 8-0 స్వీయ కవిత; 8-20 గీతావళి; 9-0 (ఆం. వా); 9-15 (ఉ. వా); 10-30 సమాప్తి

జూన్ 27 న కృష్ణాజిల్లా శాంతి మహాసభ

బందరులో వివిధ పక్షాల ప్రముఖులతో ఆహ్వానసంఘం ఏర్పాటు

బందరు, జూన్ 17

ఈనెల 27 వ తేదీన కృష్ణాజిల్లా శాంతి మహాసభ జరిపేనిమిత్తం సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. నేటి దినం డాక్టర్ కుప్పా వెంకటశాస్త్రి యం. బి. బి. యస్. గారి అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. జూన్ 27 వ తేదీన జిల్లా శాంతి మహాసభ జరుపుటకు సమావేశంలో తీర్మానింపబడి అందుకుగాను వివిధ పక్షాల ప్రముఖులతో ఒక ఆహ్వానసంఘం ఎన్నుకోబడింది. ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా డాక్టర్ కోకా నరసింహారావుగారినీ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ కుప్పా వెంకట్రామశాస్త్రిగారినీ ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా శ్రీ కోకా నారాయణస్వామి బి. ఏ. బి. యల్; శ్రీ కుందేటి సుబ్బారావుగారలుఎన్నుకోబడ్డారు. మొత్తం 11 మందితో ఆహ్వాన సంఘం ఏర్పడింది. ప్రతినిధులుగా మహాసభలో పాల్గొనువారు 8 అణాలు చెల్లించవలెనని, ఆహ్వానసంఘసభ్యులుగా చేరగోరువారు రూపాయి చెల్లించవలెనని, కార్యదర్శి తెలియజేస్తూ మహాసభను దిగ్విజయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్తపల్లిలో అగ్నిప్రమాదం

10 చొప్పవాములు దహనం

అచ్చంపేట, జూన్ 16

గుంటూరుజిల్లా నర్సరావుపేటతాలూకా కొత్తపల్లి గ్రామంలో మొన్న అర్ధరాత్రివేళ చొప్పవాములకు నిప్పుఅంటుకొని 10 వాములు దగ్ధమైనాయి. పదివేలకు పైగా నష్టం జరిగి వుంటుందని అంచనా వేయబడింది. సమీపంలో అగ్నిమాపక యంత్రాలు లేనందువల్ల అగ్నిని చల్లార్చడం సాధ్యపడలేదు.

స్వర్ణ గ్రామంలో

చీరాల, జూన్ 16

స్వర్ణ గ్రామంలో గత ఆదివారం రాత్రి నిప్పంటుకొని సుమారు 22ఇండ్లు కాలిపోయినవి. సుమారు 20 వేల రూపాయల విలువగల ఆహార పదార్థాలు, బట్టలు, పాగాలు నిల్వలు నష్టమైనవి.

చీరాల

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ నెల 16 వ తేదీన చీరాల మునిసిపల్ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు చైర్మన్ శ్రీ కడ్లే నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

పాలకొల్లు

పాలకొల్లు ప్రజల ఆందోళన ఫలితంగా మృత్యుంజయ, కొత్తపేట హిందూ ఎయిడెడ్ ఎనిమెంటరీ స్కూళ్ళను బదిలీచేయడానికి మేనేజ్‌మెంటువారు అంగీకరించారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి శ్రీ పి. ఎస్. శర్మ బహిష్కరణ

తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

కాకినాడ, జూన్ 18

కమ్యూనిస్టుపార్టీపై నింద్యప్రచారం చేస్తూ, క్రమశిక్షణనుల్లంఘించిన కారణం చేత జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడైన శ్రీ పి. యస్. శర్మను పార్టీ నుండి బహిష్కరించుకూ తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది. శ్రీ శర్మ రామచంద్రపురంలోనూ, కాకినాడలోనూ కమ్యూనిస్టు పార్టీపై జఘన్యాలు వేస్తూ ప్రచారం చేయడం, పార్టీకి విరుద్ధంగా బహిరంగ సభలలో శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యతో కలసి ఉపన్యసించడం, అందుపై జిల్లా కమిటీ సంజాయిషీ అడిగిన పిమ్మట కూడా క్రమశిక్షణను విరుద్ధంగా ప్రవర్తించడంవలన శ్రీ శర్మ పార్టీ సభ్యత్వాన్ని రద్దుచేసినట్లు జిల్లా కమిటీ ప్రకటన చేసింది.

బంట్లరహదారి చెరువులో కలిపివేత

పెక్కలి అసిస్టెంటు ఇంజనీరు అనుచిత చర్య

పెక్కలి, జూన్ 14

పెక్కలి ఫుడ్ ప్రొడక్షన్ అసిస్టెంటు ఇంజనీరు తేలినీలాపురం పాత చెరువు మరమ్మతుచేస్తున్న సందర్భంలో దానికి, మిడిబండ చెరువుకు మధ్యనున్న గోర్జి (బండ్ల రహదారి)ని కప్పించి చెరువులో కలిపివేశారు.

జిల్లా రైతు నాయకులు శ్రీ యం. రామారావుగారు ఈ విషయం ఎస్టేటు మేనేజరు దృష్టికి తెచ్చారు. ఇంజనీరు చర్య అక్రమమని, దీనివల్ల చాల ఇబ్బందులు ఏర్పడతాయని తెలియజేశారు. ఎస్టేటు మేనేజరు సమాధానం చెబుతూ, విచారణచేసి తగు న్యాయం కలుగజేస్తానన్నారు.

కర్నూలు హైస్కూళ్లలో 'షిఫ్ట్' పద్ధతి

కర్నూలు, జూన్ 19

కర్నూలు మునిసిపల్ హైస్కూలులో ప్రతిఫారానికి ఒక అదనపు సెక్షన్ తెరచి, 'షిఫ్ట్' పద్ధతి ప్రవేశపెట్టాలని నిన్న సాయంకాలం సమావేశమైన మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

స్కూలులో ప్రవేశంకోరే విద్యార్థులసంఖ్య అత్యధికంగా వున్నందువల్ల ఈ పద్ధతి అవలంబించబడింది.

ఆంధ్రరాష్ట్ర ప్రారంభోత్సవానంతరం రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఉద్యోగులు, రాజధాని నిర్మాణం ఇచ్చటికి వచ్చి చేరారు. అందువల్ల కర్నూలులో బడికివెళ్ళే పిల్లలసంఖ్య అత్యధికమైంది.

అదనంగా ఎన్ని సెక్షనులు తెరచిందీ, అదనంగా ఎంత సిబ్బంది కావలసిందీ ఒక వారంరోజులలోపల తెలియజేయాలని హైస్కూలు ప్రధానోపాధ్యాయుణ్ణి కౌన్సిల్ ఆదేశించిందికూడ.

సభలు సమావేశాలు

వరంగలుజిల్లా కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం ఈనెల 25-26 తేదీల్లో వరంగలు తాలూకా ఘాగల్లు గ్రామంలో జరుగుతుంది.

డమ్ డమ్‌లో 36 గంటలు ఏకధాటిగా ఫ్రెంచి విమానం సోదా

ఆయుధ సామగ్రి స్వాధీనం: విమానం సైగాన్ సాగిపోవడానికి అనుమతి

కలకత్తా, జూన్ 19

నిన్న డమ్ డమ్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులచే ఆపు చేయబడిన ఫ్రెంచి విమానానికి 36 గంటల సోదా అనంతరం ఈ వేళ రాత్రి ఇండోచైనా పయనమై వెళ్లడానికి అనుమతి ఇవ్వబడింది.

ఈ విమానంవాళ్ళు ఇండోచైనాకు వెడుతున్న మరొక రెండు ఫ్రెంచి విమానాలుకూడా విమానాశ్రయంలో సోదాచేసి ఆ విమానాలు వెళ్ళిపోవడానికి అధికారులు అనుమతిచ్చారు.

ఇందులో ఒక విమానం డమ్ డమ్ విమానాశ్రయంలో నిన్న దిగింది. రెండోది ఇక్కడ విమానాశ్రయంలో దిగకుండా భారత భూభాగంమీదుగా వెళ్ళిపోవడానికి ఉద్దేశించిందిగాని ఇంజన్ చెడిపోవడం వల్లనంగా తప్పని సరిగా డమ్‌డమ్‌లో దిగవలసివచ్చింది.

విమానాల్లో ఉన్న వస్తువులను ఖచ్చితంగా తనిఖీచేయాలని కస్టమ్స్ అధికారులకు ఆజ్ఞలు జారీ చేయబడ్డాయి. ఆ విధంగానే సోదాచేసి విమానంలో నుండి కొన్ని ఆయుధాలను, మరికొంత అభ్యంతరకరమైన సామగ్రిని స్వాధీన పరచుకున్నారు. పత్రాలలో ఉదహరించిన 20 పెట్టెలను, పత్రాల్లో ఉదహరించబడిన ఆరు పెట్టెలను కస్టమ్స్ అధికారులు స్వాధీనపరచుకొన్నారు. రెడ్ క్రాస్‌కు సంబంధించిన రెండు స్ట్రెచర్లనుమాత్రం వదలివేశారు.

మామూలు రుసుములలో ఉన్న 12 మంది ప్రయాణీకులలో ముగ్గురుకు మిలిటరీ యూనిఫారములు ఉన్నాయి. వారిసామానులలో దొరికిన కాగితాలలో కూడా అలాగే వ్రాసి ఉంది.

మిలిటరీ సామగ్రి

కస్టమ్స్ కలెక్టర్, కస్టమ్స్ డిపార్టుమెంటుకు చెందిన సాంకేతిక నిపుణులు, పోలీసు కార్యాలయానికి చెందిన ఆయుధ నిపుణుడూ ప్రత్యేకంగా దగ్గర ఉండి విమానాశ్రయంలో ఈ విమానాలను సోదా జరిపించారు.

మిలిటరీకి సంబంధించిన కొంత సామగ్రి విమానాల్లో ఉన్నట్లు ధృవపడిందని ఒక కస్టమ్స్ ఆఫీసరు తెలియజేశారు.

విమానంలో ప్రయాణం చేస్తున్న వారి వ్యక్తిగత సంబంధమైన వస్తువులను మాత్రం స్వాధీనపరచుకొన్నారో అధికారులు బయటపెట్టలేదు. 3 రివాల్వర్లు, మిలిటరీ తర్ఫీదుకు సంబంధించిన రెండు పుస్తకాలను మాత్రం అధికారులు స్వాధీనపరచుకొన్నట్లు తెలుస్తున్నది.

ఇంజన్ చెడిపోవడం మూలంగా దిగిన విమానంలో దొరికిన కాగితాల ప్రకారం ఇండోచైనాలో ఒక సైనికుని స్థానంలో మరొకరని ఆ విమానంలో పంపిస్తున్నట్లు తెలుస్తోంది.

అంతుదొరకని పైమానికుడు

నిన్న ఇక్కడ ఆపుచేయబడిన ఫ్రెంచి విమానాలకి వెంటిన ఒక పైమానికుడు కనిపించడంలేదు.

పైమానికుల పేర్లను తెలిపేపత్రంలో అతనిపేరున్నప్పటికీ అతని పాస్‌పోర్టు కూడా కనిపించడంలేదు. విమానం ఇక్కడనుండి కదలివెళ్ళేముందు ఆ పైమానికుణ్ణి మాకు కనబరచలేకపోయారు భారతీయ పోలీసు అధికారులు డిమాండ్ చేశారు. ఆ పైమానికుని బాడీ తెలుసుకోలేని పక్షంలో అతని పాస్‌పోర్టు యివ్వగలరా కంపెనీవారిని వ్రాసి ఇవ్వాలని కోరారు.

ఆ విమానం రెండుమూడు ఆరు గంటలకు సైగాన్ పయనమై వెడుతుందని తెలుస్తోంది.

విమానంలోని కెప్టెన్‌ను అంతులేని ఆ పైమానికుని బాడీను గురించి ఒక పత్రం వ్రాసి యివ్వమని అధికారులు డిమాండ్ చేసిన మీదట ఈవేళ రాత్రి ఆ పైమానికుడు బయలుదేరాడు.

ఢిల్లీలో అధికారవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 19

నిన్న డమ్‌డమ్ విమానాశ్రయంలో సోదాచేయబడిన ఫ్రెంచి విమానంలోని ప్రయాణీకులను ఇండోచైనాకు వెళ్ళడానికి భారతీయ అధికారులు అనుమతి నిచ్చారనీ, పత్రాల్లో ఉదహరించబడిన సామగ్రినిసంబంధించి ఆలస్యానంతరం తనిఖీచేసేందుకు ఆపుచేశారని ఢిల్లీలో అధికార వర్గాలద్వారా తెలియవస్తున్నది.

అంతకుముందు నిర్ణయించినట్లుగా కాక అకాలంలోనే వచ్చే ఫ్రెంచి మిలిటరీ విమానాలు, సివిల్ విమానాలు భారత భూభాగంమీదుగా వెళ్ళేందుకు భారత ప్రభుత్వ అనుమతి పొందితీరవలసిఉందని ఇక్కడ అధికారులు వివరించారు.

మిలిటరీ విమానాలైతే ఫ్రెంచి ప్రభుత్వం ముందుగానే భారత ప్రభుత్వ అనుమతిని పొందాలి. మిలిటరీ విమానాలను కూడా అందులో సైనికులను, ఆయుధ సామగ్రిని చేరవేయనప్పుడే అనుమతి ఇవ్వబడుతుంది. ఏది ఏమైనా విమానాలను సోదాచేసేందుకు భారత ప్రభుత్వం అధికారం కలిగి ఉంటుంది.

ఫ్రెంచి సివిల్ విమానాలు నిర్ణీత కాలంలో గాకుండా వేరే భారత భూభాగంమీదుగా వెళ్ళాలంటే ఫ్రెంచి అధికారులు భారత వైమానిక శాఖాధిపతినుండి అనుమతిని పొందాలి. ఈ విమానాలు భారత భూభాగంలో దిగినప్పుడు వాటికి భారత వైమానిక నిబంధనలు వర్తిస్తాయి. తత్ఫలితంగా అందులో సైనికులు, ఆయుధ సామగ్రి ఉండరాదు.

ఈ నిబంధనల ననుసరించే నిన్న కలకత్తాలో ఫ్రెంచి విమానాలు సోదా చేయబడినాయి. విమానంలో ఉన్న 84 మంది ప్రయాణీకులలో కొంతమంది మిలిటరీ యూనిఫారాల్లో ఉన్నారు. మరి కొందరికి ఇండోచైనాలోని వివిధ మిలిటరీ స్థానాల్లో ఉద్యోగులుగా నియమించబడినట్లుగా పత్రాలు దాఖలాలు కనిపించాయి. పత్రాల్లో ఉదహరించబడిన సామగ్రి కూడా విమానంలోఉంది. అందువలన సోదా అనంతరం ప్రయాణీకులను వెళ్ళనిచ్చి, పెట్టెలను మాత్రం ఆపుచేశారు.

సింహళీయులకు మాత్రమే ఉచిత విద్యా విధానం

సింహళ ప్రభుత్వ నిర్ణయం?

కొలంబో, జూన్ 19

ఉచిత విద్యా విధానంవల్ల లాభం పొందుతున్న సింహళ జాతీయేతరుల లెక్కలను తీయవలసిందిగా సింహళ ప్రభుత్వం ఒక వుత్తరువును జారీచేసినట్లు తెలియవస్తోంది. ఈ ఉచితవిద్యా విధానాన్ని సింహళ జాతీయేతరులకివ్వకుండా ఒక్క సింహళ జాతీయులకే యిచ్చేట్లయితే ప్రభుత్వానికి యెంత లాభం కలుగుతుందో తేల్చాలని ప్రభుత్వోద్దేశము.

ఇప్పుడు, సింహళంలో యూనివర్సిటీ విద్యవరకూ ఉచిత బోధన జరుగుతూంది. ఇంతవరకూ, విద్యాబోధనలో సింహళ జాతీయులకూ, తదితరులకూ మధ్య భేదం చూపించటం లేదు. కాని యికముందు సింహళ జాతీయులకు మాత్రమే వుచిత విద్యాబోధన చేయాలని సింహళ ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవస్తున్నది.

ఇండియాలో టెలివిజన్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 19

భారతదేశంలో టెలివిజన్ ప్రవేశపెట్టేందుకు సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ ఒక స్కీమును పరిశీలించుతోందని తెలుస్తోంది.

ప్రగాఢాత్మక చర్యగా టెలివిజన్ స్టేషన్‌ను ప్రస్తుతం బొంబాయిలో స్థాపించాలని అనుకొంటున్నారు. ఈ చిన్న స్కీముకు యేడాదికి పాతికలక్షల రూపాయల ఖర్చు అవుతుంది. ఈ స్కీమును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చుతారు.

చేతితో చేసిన వున్ని దుప్పట్లను సగం రేటుకే రైళ్ళలో బుక్ చేయవచ్చునని రైల్వేబోర్డు నిర్ణయించింది.

విశాలాంధ్రకు నిజాం నవాబు గవర్నరు గిరీ

ఆంధ్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు మంత్రి విశ్వనాథంగారి వెల్లడి

హైదరాబాద్, జూన్ 19

హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడాలనీ, అట్టి విశాలాంధ్రకు నిజాం నవాబు గవర్నరుగా వుండాలనీ ఆంధ్ర ప్రభుత్వం ఫజలాలీ కమిషనుకు అందించిన నివేదికలో పేర్కొన్నట్లు ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడిక్కడ వెల్లడించారు.

ఆయనిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలు కావాలని కోరేవారి వాదనలో అర్థంఏమిటో తమకు బోధపడ్డం లేదన్నారు.

హైదరాబాద్ రాజధానిగా తెలుగు ప్రాంతాలన్నింటినీ కలిపి విశాలాంధ్ర ఏర్పడాలని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘానికి సమర్పించిన నివేదికలో ఆంధ్ర ప్రభుత్వం కోరిందనీ, అలా ఏర్పడే విశాలాంధ్ర "ఏ"తరగతి రాష్ట్రంగా వుండాలనీ, దానికి నిజాం నవాబు గవర్నర్‌గా వుండాలనీ స్పష్టపరిచినట్లు శ్రీ విశ్వనాథంగారు చెప్పారు.

భారతదేశంలో విశాలాంధ్ర పెద్ద రాష్ట్రాలలో ఒకటిగా వుండగలదనీ, రెండు రాష్ట్రాలకన్నా ఏకైక విశాలాంధ్రకు ఎక్కువబలముండి వుండగలదనీ ఆయన అన్నారు. ఇప్పుడు రెండు రాష్ట్రాలు కావాలనివాదించేవారు త్వరలోనే ఏకైకరాష్ట్రంలో కలిగేలాభాలను గుర్తించాలనీ ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

అసలు డిసెంబరు 1765 కు పూర్వం సర్కారుజిల్లాలు, తెలంగాణా జిల్లాలూ కలిసేవుండేవనీ, ఈస్టిండియా కంపెనీవారి ఒత్తిడికి లొంగి నిజాం నవాబు సర్కారుజిల్లాలను బ్రిటిషువారికి దత్తంచేశాడని విశ్వనాథంగారన్నారు. ఇప్పుడు బ్రిటిషువారు దేశం వదలిపోయారు కాబట్టి తెలంగాణా సర్కారుజిల్లాలు ఒకటిగా కలవవలసిన అవసరం ఉందన్నారు.

నందికొండ ప్రాజెక్టుసంగతి ప్రస్తావించి ఈ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చకలరనే విశ్వాసం తమకు కలదని చెప్పారు. పులిచింతల ప్రాజెక్టును గురించి ఆతర్వాత ఆలోచించవచ్చునన్నారు.

మద్యనిషేధ సమస్య

మద్యనిషేధ సమస్యను ప్రస్తావించి మద్యనిషేధాన్ని రద్దుచేయవలసిందిగా రాష్ట్ర శాసనసభ తీర్మానించిందని విశ్వనాథంగారన్నారు.

ఆంధ్రప్రభుత్వం గీతపనివారికి తాటి, ఈతచెట్లను తిరిగి అప్పగించ దలచిందని, గీతపనివారు నీరాను తీసి బెల్లం తయారు చేయడాన్ని సద్వినియోగపరచుకొనగలరనే నమ్మకం తమకు వుందని ఆయన చెప్పారు.

నీరా సద్వినియోగానికి ప్రభుత్వం సహకార సంఘాల నేర్పరచ తలచిందని ఆయన వెల్లడించారు. తాటిచెట్లు ఉన్న మండలాలలో పెరిగే చెట్లు అనీ, తీన్నీ కల్లు సమస్యలో ముడిపెట్టక సద్వినియోగపరచడమెలాగో ఆలోచించాలనీ ఆయన అన్నారు.

అణు బాంబులకు అట్లీ భయ ప్రకటన

కరాచీ, జూన్ 19

"మనందరం సర్వనాశనంకాకుండా కాపాడబడేటందుకై" ఉన్నతస్థాయిలో చర్చలు జరపవలసిందిగా తాను బ్రిటిషు ప్రధాని చర్చిలును కోరినట్లు బ్రిటిషు కార్మికపక్ష నాయకుడు క్లెమెంట్ అట్లీ నేడిక్కడ యార్క్‌షైర్ గని కార్మికుల సభలో చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నాడు: "రష్యాలో మార్పువచ్చింది. దానిలో కాస్త ఆశాభావం కనపడవచ్చు. ప్రపంచము అంతా ఏకం కావడానికి మనం ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలి.

"హైడ్రోజన్ బాంబువంటి సర్వవిధ్వంసకరాయుధాల ప్రమాదం గమనించాలి. మనం అందరం సర్వనాశనం గాకుండా రక్షించుకొనేటందుకు మనం త్వరలో ఏదో వొకటి చేయాలి. ఈ మారణాయుధం కలవ మనదేశం, అమెరికా, ఇతరదేశాలంకూడ నష్టపడతాయి."

రైతు సంస్థల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ యోచన

కర్నూలు, జూన్ 19

వివిధ రాష్ట్రాలలోనూ కేంద్రంలోనూ రైతు సంస్థలను ఏర్పరచాలనీ, వారు పండించిన పంటను సహకార పద్ధతిపై అమ్మేందుకు తగు వ్యవస్థను కూడా నిర్మించాలని కేంద్రప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ సమస్యలను గమనించేందుకు వచ్చేనెలలో రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశాన్ని జరపాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్ నిశ్చయించారు. ఈ సమావేశానికి వచ్చే టప్పుడు కొంతమంది "అనుభవజ్ఞులైన రైతులను"కూడా తమ వెంటతీసుకొని రావాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రులకు ఆయన ఆదేశించారు.

పశ్చిమజర్మనీ ఆయుధ ధారణకు సమర్థన

సోవియట్లపై ఆరోపణలు చేస్తూ బ్రిటిష్ కార్మిక పక్ష నాయకుల కరపత్రం

లండన్, జూన్ 19

యూరపు రక్షణ సంఘంలో పశ్చిమజర్మనీ ఆయుధాలు ధరించి, పాల్గొనడాన్ని సమర్థిస్తూ, సోవియటు ప్రభుత్వం విస్తరణవాంఛతో యుద్ధానికి దారితీస్తుందని ఆరోపిస్తూ నేడు బ్రిటిష్ కార్మికపక్ష కార్యవర్గం ఒక కరపత్రం తెచ్చింది.

సోవియట్ ప్రభుత్వం విస్తరణ ధోరణిని అవలంబిస్తూందనీ, పరిస్థితిలో నైనా అది మితి తప్పి చురుచి ప్రపంచ యుద్ధానికి కారణం కాగలదనీ హెచ్చరిస్తూ నేడు బ్రిటిష్ కార్మికపక్ష నాయకులు ఒక కరపత్రాన్ని ప్రకటించారు.

బ్రిటిష్ కార్మిక పక్షంలో చీలికలు తెచ్చిన పశ్చిమ జర్మనీ ఆయుధధారణ సమస్యపై నాయకత్వం దృక్పథాన్ని వివరించేటందుకై కార్యవర్గం ఈ కరపత్రాన్ని ప్రకటించింది.

పశ్చిమ జర్మనీని పశ్చిమ యూరపియన్ దేశాలలో చేర్చుకొనేటందుకు కొంతకాలంగా ప్రయత్నం జరుగుతూందనీ, ఆరురాజ్యాలతో యూరపు రక్షణ సంఘాన్ని ఏర్పరచే ప్రయత్నం దానిలో ఒక మెట్టుమాత్రమేనని ఆ కరపత్రం తెలుపుతూంది.

తూర్పు జర్మనీ అప్పుడే పెద్ద సైన్యబలాన్ని కూర్చుకొన్నదనీ, దానితో పోలిస్తే పశ్చిమ జర్మనిది ఓ సైన్యమే కాదనీ దానిలో వ్రాశారు.

యూరపు రక్షణసంఘంలో పశ్చిమ జర్మనీ కిచ్చిన రక్షణలను వివరిస్తూ బ్రిటిష్ కార్మిక నాయకులు ఆ కరపత్రంలో ఇల్లా వ్రాశారు:

"యుద్ధం వస్తే జయం సాధించడం కోసం యూరపు రక్షణ సంఘాన్ని ఏర్పరచలేదు. యుద్ధాన్ని నివారించేటందుకే ఆదివుద్దేశించబడింది. పాశ్చాత్య రాజ్యాల సమష్టి రక్షణ ఏర్పాట్లలో యూరపు రక్షణసంఘం ఒకటి. విస్తరణ కారుల దురుసు చర్యల మూలంగా యుద్ధం రాకుండా పక్కబెడుకు కలిగించడానికే అది వుద్దేశించబడింది."

సింహళంనుండి చైనాకు రబ్బర్ ఎగుమతి

కొలంబో జూన్ 19

ప్రపంచమార్కెట్లోవున్న ఖరీదు కంటె ఎక్కువ ఖరీదుతో సింహళంలో తయారయ్యే క్రేప్ రబ్బరును కొంటామన్న చైనా ప్రభుత్వ హామీనను సింహళ ప్రభుత్వం అంగీకరించింది.

క్రేపురబ్బరు ఖరీదు, ప్రపంచ మార్కెట్లో, పౌండు 22 పెన్సటగా చైనా ప్రభుత్వం అతిరబ్బరుకు 27 పెన్సు యిస్తానన్నది.

ఈ రబ్బరుకు స్టెర్లింగ్ రూపంలో డబ్బును తీసికోవాలని సింహళప్రభుత్వం ప్రస్తుతం ఆలోచిస్తోంది. కాని, త్వరలోనే పెకింగ్‌కు వెళ్లనున్న సింహళ వాణిజ్య ప్రతినిధివర్గం, ఈ రబ్బరుకు బదులుగా చైనానుండి బియ్యాన్ని, బొగ్గును కొనవచ్చునని కూడా తెలుస్తూంది.

అణుబాంబులపైనే ఆధారపడరాదు

అమెరికా రక్షణోద్యోగుల సభలో రాడ్‌ఫర్డ్ ప్రకటన

క్వాంటికో, (వర్జీనియా) జూన్ 19

పదాతి, నౌకా, వైమానిక సైన్యాలను పెంచుకోకుండా ఒక్క అణ్వాయుధాల మీదనే ఆధారపడి కూర్చోడం పనికి రాదని అమెరికా సైన్యాధ్యక్షవర్గాల ఛైర్మను అడ్మిరల్ రాడ్‌ఫర్డ్ నేడు రక్షణశాఖోద్యోగుల సభలో చెప్పారు.

ఇక్కడ జరుగుతున్న రక్షణశాఖ ఉన్నతోద్యోగుల సభలో రాడ్‌ఫర్డ్ ప్రకటనచేస్తూ ఇలా అన్నాడు:

"రాబోయే యుద్ధం సుదీర్ఘ కాలం జరగగలదనీ, మనకున్న సైన్యపు రిజర్వులను త్వరగానైనా కూడదీసుకొనేటందుకు వ్యవధి దొరకవలుస్తుందనీ అనుకోవద్దు.

"అందుచేత యుద్ధానికి సిద్ధంచేయబడిన సైన్యాలమీదనే మనం అధికంగా శ్రద్ధచూపించాలి."

రక్షణ సమస్యలను చర్చిస్తున్న ఈ సమావేశంలో పాల్గొనేటందుకై అధ్యక్షుడు ఐసన్‌హోవరు కూడా వస్తున్నాడు.

కామరాజ్ నాడార్‌కు కమ్యూనిస్టుపార్టీ పోటీ

మద్రాసు, జూన్ 19

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ఏ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు పోటీ చేసినప్పటికీ అక్కడ కమ్యూనిస్టుపార్టీ పోటీ పెడుతుందని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

శ్రీ నాడార్ ఇంకా తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని ఎంచుకోలేదు.

శ్రీమతి విజయలక్ష్మి జెనీవా పయనం

బొంబాయి, జూన్ 19

విశ్వరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు జెనీవా బయలుదేరి వెళ్ళింది.

జెనీవాలో తాను జెనీవా మహాసభ ప్రతినిధుల సెక్రటరీని కలుసుకోబోనని ఆమె తెలియజేసింది. జెనీవానుంచి ఆమె యుగోస్లావియా వెడుతుంది. అక్కడ నుంచి ఇంగ్లండు మీదుగా జూలై 2 వ వారంలో ఇండియా తిరిగివస్తుంది.

లావోస్ కంబోడియాలలో యుద్ధవిరమణ యత్నం

ఉభయ పక్షాల సైన్యాధ్యక్షప్రతినిధులను ఆహ్వానిస్తూ ఇండోచైనా సమావేశ నిర్ణయం

జెనీవా, జూన్ 19

లావోస్, కంబోడియాలలో యుద్ధవిరమణ ఏర్పాట్లను చర్చించేటందుకై జెనీవాలోగాని, యుద్ధరంగంలోనేగాని సమావేశం కావలసిందిగా ఉభయపక్ష సైన్యాధ్యక్షుల ప్రతినిధులనూ ఆహ్వానిస్తూ నేడు ఇండోచైనా సమావేశం నిర్ణయించింది. ఆ రాష్ట్రాలనుంచి విదేశసైనికులనూ, సైనిక నిపుణులనూ పంపివేసే సమస్యను వారు ప్రప్రథమంగా సమాలోచిస్తారు.

ఇండోచైనా సమస్యపై జెనీవాలో నేడు తొమ్మిదిరాజ్యాల రహస్య సమావేశంలో చర్చలు కొంతముందుకు నడిచాయి.

ఫ్రెంచి, వియత్‌మిన్ సైన్యాధ్యక్షులు లావోస్, కంబోడియాలలోగూడ యుద్ధ విరమణ వ్యవహారాలను చర్చించాలని సమావేశంలో అంగీకరించారు.

వియత్నామ్‌లో యుద్ధ విరమణను గూర్చి చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే అక్కడ యుద్ధం నిలుపుదల జరగవచ్చు.

సమావేశానికి ముందు చర్చలు సఫలం అయ్యేటందుకై విభిన్న రాయబారవర్గాలవారి మధ్య సుదీర్ఘ ముఖాముఖి చర్చలు జరిగాయి. ముఖ్యంగా లావోస్, కంబోడియాలలో యుద్ధ విరమణ చర్చలు జరగాలనే ప్రతిపాదనలు తయారు చేయడానికై పాశ్చాత్య రాజ్యాలు చాల ఆలోచనలు జరిపాయి.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్, అమెరికాప్రతినిధి బెడెల్ స్మిత్‌తోనూ, ఆటు తర్వాత చైనా ప్రధాని చౌఎన్‌లైతోనూ ప్రసంగించాడు.

ఈ చర్చల ఫలితంగా తొమ్మిది రాజ్యాలసభ మామూలుకన్న చాలగు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. రెండుంబావు గంటలకాలం జరిగిన ఈ చర్చలలో దిగువ అంశాలమీద ఒప్పందం కుదిరింది.

1. జెనీవాలోగాని, యుద్ధరంగంలోనేగాని ఉభయపక్ష సైన్యాధిపతుల ప్రతినిధులు వెంటనే సమావేశంకావాలి.

2; లావోస్, కంబోడియాలలో యుద్ధచర్యల నిలుపుదలకు సంబంధించిన సమస్యలను వారుపరిశీలించాలి. విదేశీ సైన్యాలను, విదేశీయ సైన్యనిపుణులను పిలిపించివేయడానికి సంబంధించిన సమస్యను ప్రప్రథమంగా ఆలోచించాలి. ఈ విషయంలో వేర్వేరు ప్రతినిధులు ఈ సమావేశంలో తెలిపిన అభిప్రాయాల్నీ, ఇచ్చిన సూచనల్నీ గమనికలో వుంచుకోవాలి.

3. వారు తమ సలహాలను, అభిప్రాయాలను సాధ్యమైనంత త్వరలో తొమ్మిది రాజ్యాల సభకు అందచెయ్యాలి.

తర్వాత తొమ్మిది రాజ్యాల రహస్య సమావేశాల్ని ఇంకనూ జరపవలసిందిగా నిర్ణయం తీసుకొన్నారు.

ఫ్రెంచి ప్రతినిధి

ఫ్రెంచిప్రతినిధిలావోస్, కంబోడియాలలో యుద్ధవిరమణ సాధనకై ఉభయపక్ష సైన్యాధ్యక్షుల ప్రతినిధులూ సమావేశం కావాలనే ప్రతిపాదనను సభలో తెచ్చాడు.

ఆయన ప్రతిపాదన రెండో అంశములో లావోస్, కంబోడియాలనుంచి విదేశ సైన్యాలను తొలగించాలంటూ వుంది. దానిని వివరిస్తూ ఫ్రెంచి ప్రతినిధి శ్రీ తాత్కాలిక నాయకుడు జీన్ చౌవెల్ ఇల్లా అన్నాడు:

"లావోస్, కంబోడియా దేశాల సైన్యాలలో వున్న ఫ్రెంచి అధికారులను జాన్-కమిషన్ శిక్షకుల్నీ పంపివెయ్యరాదు."

అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు వాల్టర్ బెడెల్ స్మిత్ ఫ్రెంచిప్రతినిధి వాదాన్ని సమర్థించాడు.

వెంటనే మోలోటావ్ ఆ సూచనకు అభ్యంతరం చెపుతూ ఇల్లా అన్నాడు: "ఫ్రెంచి ప్రతినిధి ప్రారంభిక చర్చలలో ఈ ప్రసంగమే లేదు. కాని ఇప్పుడీ కొత్తసమస్యను తెస్తున్నాడు."

తర్వాత సైన్యనిపుణుల్నీ, శిక్షకుల్నీ తీసుకుపోవాలనే విషయాన్ని ఉభయపక్ష సైన్యాధ్యక్ష ప్రతినిధుల చర్చలకు పంపడానికి నిర్ణయం తీసుకోబడింది.

తర్వాత లావోస్, కంబోడియాలలోని ఉభయపక్షాల సైన్యాధ్యక్షులకు ఆయా రాష్ట్రాలలో యుద్ధ విరమణ చర్చలు జరిపేటందుకై ప్రతినిధులను పంపకలసిందిగా తొమ్మిదిరాజ్యాలసభ పిలిచింది.

ప్రతినిధుల స్వదేశగమనం

సోవియటు విదేశాంగమంత్రి మోలటావ్ నేటిరాత్రి మాస్కో తిరిగి వెళ్ళిపోయాడు.

ఉత్తర కొరియా విదేశాంగమంత్రి జనరల్ నామ్‌ఇల్ నేడు మధ్యాహ్నం ఉత్తర కొరియాకు తిరిగి పోయాడు.

నామ్‌ఇల్ వెళ్ళేముందు ఒక ప్రకటన చేస్తూ "కొరియా చర్చల వైఫల్యం బాధ్యత పశ్చిమ దేశాలదే" అన్నాడు.

ఆయనకు చైనా, సోవియట్, వియత్మిన్ ప్రతినిధులు విమానాశ్రయంలో వీడ్కోలు నిచ్చారు.

రేపుదయం బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ జెనీవానుంచి బయలుదేరుతాడు. వారిలో పారిస్‌లో నూతన ఫ్రెంచి ప్రధాని పీరే మెండే-ఫ్రాన్సును బ్రిటిష్ రాయబార కార్యాలయంలో జరిగే విందులో కలుసుకొంటాడు.

గౌతేమాలా

(1 వ పేజీ తరువాయి)

"ప్రపంచ ప్రజలూ, అమెరికన్ ప్రజలుగూడా మా అండనే వున్నారనీ, వుంటారనీ విశ్వసిస్తున్నాం."

బ్రిటిష్ దృక్పథం

గౌతేమాలాలో జరిగే యుద్ధంవల్ల, 'కారిబ్బియన్'లోని బ్రిటిషు సైన్యాలను కదపటమంటూ జరగదని ఒక బ్రిటిషు రక్షణ సైన్య శాఖాధికారి అన్నాడు.

ఒక బ్రిటిషు విదేశాంగ శాఖాధికారి "గౌతేమాలా యుద్ధాన్ని బ్రిటిషు ప్రభుత్వం చాల జాగ్రత్తగా పరిశీలిస్తోంది." అని అన్నాడు:

పొయగుచేవున్న బ్రిటిష్ హోండురాలోని బ్రిటిషు పౌరుల ప్రాణాలకు గూడా ప్రమాదం ఏర్పడే స్థితి కలిగితే, బెర్ముడాలోని బ్రిటిషు ఆహారనౌకలు పిలువబడవచ్చునని తెలుస్తోంది. అక్కడ బ్రిటిష్ క్రూయిజర్ షెఫీల్డ్, ఫ్రిగేట్ కెన్నెట్‌లు వున్నాయని తెలుస్తోంది.

వెస్ట్ ఇండీస్‌లో అమెరికా స్థావరాలు?

గౌతేమాలా పరిస్థితి విషమించితే, బ్రిటిష్ వెస్ట్ ఇండీస్‌లోని 'బ్యూనియా' ప్రాంతాన్నీ, బ్రిటిష్ గయానాలోని 'ఎట్కిన్‌సన్ ఫీల్డ్'నూ అమెరికా వుపయోగించుకో వచ్చునని అధికార పూర్వకంగా తెలుస్తోంది.

1940లో జరిగిన ఆంగ్లో-అమెరికన్ ఒడంబడిక ప్రకారం, ఈ స్థానాలను అమెరికా 99 సంవత్సరాలవరకూ, అవసరమైనప్పుడు వుపయోగించుకొన వచ్చునట.

కార్మికులకు జీతంతో రెండు వారాల సెలవు

అంతర్జాతీయ కార్మిక సమావేశం సూచన

జెనీవా, జూన్ 19

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ కార్మిక సమావేశంలో ఏటా పదిహేను రోజులు కార్మికులకు జీతంతో సెలవు నివ్వాలనే తీర్మానం అంగీకరించబడింది. దీనికి అనుకూలంగా 135 మంది, వ్యతిరేకంగా 20 మంది వోటు చేశారు. 23 మంది తటస్థంగా వున్నారు.

21—6—54

శ్రీలక్ష్మీ టాకీస్
బ్రతుకు తెరువు
నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు
5 వ వారం 2 ఆటలు

శ్రీమారుతి సినిమా
వూజా
భరత్ భూషన్, పూర్ణిమ
3 ఆటలు

శేష్ మహాల్
SHART షర్ట్
శ్యాను, దీపక్, శశికళ
3 ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
పాతాళభైరవి
రామారావు, మాలతి, రేలంగి
2 ఆటలు

శ్రీఈశ్వర మహాల్
అందాజ్
కొత్త కాపి
నర్గీస్, దిలీప్, రాజ్‌కపూర్
2 ఆటలు

శ్రీవిజయ టాకీస్
మాయారంభ
యన్. టి. రామారావు, అంజలి
2 ఆటలు

శ్రీలీలామహాల్
The Sword and the Rose
వీరరక్త ఖడ్గం
పంచరంగులు 3 ఆటలు

గుంటూరు సినిమాలు

ప్రభాకర్ టాకీస్
శాంతి
గోపి సుబ్బారావు, సావిత్రి, పేకేటి
2 ఆటలు

శ్రీలక్ష్మీపిక్చర్ ప్యాలెస్
శోభ (హిందీ)
ఉషాకిరణ్, అభిభట్టాచార్య
2 ఆటలు

చదవండి!
గోదాన్
రచన: ప్రేమచంద్
జమీందారుల, వడ్డీవ్యాపారుల దుర్దాహపు కోరల్లో చిక్కుకుని, చితికిపోయిన, రైతుల బాధామయ జీవితాలను అతి సహజంగా చిత్రించిన నవల. ప్రతి ఒక్కరూ చదువవలసిన పుస్తకం.
487 పేజీలు (పోస్టేజి అదనం) వెల: రు. 3-12-0
విశాలాంధ్ర ప్రచురణాలయం
బకింగ్‌హాంపేట పోస్టు విజయవాడ 2

విశాలాంధ్రపత్రికకు, ముద్రాపకులు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు— ముద్రణ: స్వతంత్ర ఆఫ్సు ప్రింటర్సు, పరేడ్ గ్రౌండ్ పేట, విజయవాడ. సంపాదకవర్గం:— పాటూరి బాలమంగరావు, అధ్యక్షులు కంఠంపాటి నృసింహరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు.